


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


**రవాణా శాఖలో అనవసర నిబంధనలు తొలగించండి:**




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 209 | మంగళవారం 04- 08 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


# నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రోబోటిక్ శస్త్రచికిత్సలు పూర్తి



నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రోబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి అయ్యాయని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందని వ్యాఖ్యానించారు. నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన రోబోటిక్ **మిగతా2లో**

# మందుల పంటల ముప్పు ప్రకృతి వ్యవసాయమే దిక్కు అంటున్న విశ్లేషకులు..!



మనం రోజువారీగా తినే ఆహారం అమృతం లాగా ఉండాలి కానీ ఈ రోజుల్లో అది విషంగా మారిపోతోంది. ఒకప్పుడు పొలాల్లో పక్షుల కిలకిలారావాలు వినపడేవి అలాగే పశువులు హాయిగా మేత మేసేవి. మరి ఈ రోజు పరిస్థితి ఏమిటి. పంట దిగుబడి పెంచడం కోసం విపరీతంగా రసాయన ఎరువులు క్రిమిసంహారక మందులు వాడుతున్నాం. ఈ రసాయనాల ఘాటుకి గాలి నీరు నేల అన్నీ కలుషితమైపోతున్నాయి.

# విదేశీ ఉద్యోగ కలలకు తెలంగాణ సర్కార్ అండ..



2 త్వరలో 'సీఎం విదేశీ ఉద్యోగ పథకం

# పాఠశాల విద్యార్థులకు సరికొత్త కానుక



## ఉచిత టిఫిన్ తర్వాత ఇప్పుడు వారానికి ఒక్క రోజు చికెన్ బిర్యానీ..!

తమిళనాడు ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకంలో ఒక సరికొత్త మరియు వినూత్నమైన ఆలోచనను అమలు చేయడానికి రంగాన్ని సిద్ధం చేస్తోంది. **మిగతా2లో**



# "ఎవరి సాయం లేకుండా ఎన్నికల అఫిడవిట్ నింపగలవా?"

## సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఘాటు విమర్శలు

- నిరుద్యోగుల అంశంలోకాంగ్రెస్‌పై కేటీఆర్ విమర్శలు
- యూత్ డిక్లరేషన్ హామీలు అమలు కావడం లేదని ఆరోపణ
- పోలీసు నియామకాలపై ప్రభుత్వాన్ని నిలదీత
- రేవంత్ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం
- రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్
- రెండు లక్షల ఉద్యోగాల భర్తీపై ప్రశ్నలు

తెలంగాణలో నిరుద్యోగుల పరిస్థితిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ ంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయ ంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రెండు లక్షల ఉద్యో గాల భర్తీపై సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడు తూ.. 'యూత్ డిక్లరేషన్' పేరిట కాంగ్రెస్ నిరుద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చిందని అన్నారు. అసెంబ్లీ **మిగతా2లో**



# ప్లాస్టిక్ కరెన్సీ వచ్చాక పేపర్ నోట్లు బ్యాన్..!

## కేంద్రం నుంచి బిగ్ అనౌన్స్‌మెంట్.. అసలు క్లారిటీ వచ్చేసింది..

ప్లాస్టిక్ కరెన్సీ నోట్లపై కేంద్రం నుంచి మరో అప్డేట్ వచ్చింది. ఆర్బీఐ త్వరలో ప్లాస్టిక్ నోట్లను ప్రవేశపెట్టేందుకు రెడీ అవుతోంది. అయితే ఇవి అందుబాటులోకి వచ్చాక పేపర్ కరెన్సీ ఏమవుతుందనే ప్రశ్నలు చాలామందిలో వస్తున్నాయి. వీటిని రద్దు చేస్తారా అనే వార్తలు వస్తున్నాయి ప్లాస్టిక్ కరెన్సీ నోట్లను త్వరలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా **మిగతా2లో**



# పద్మశాలి నేతన్నల వైభవ శతకం

**నేతన్న చేయి పడితే దారానికి ప్రాణం వస్తుంది!**

పద్మశాలి వేలు కదిలితే వస్త్రానికి రూపం వస్తుంది. తరతరాల సంస్కృతికి రూపునిస్తూ, నాగరిక ప్రపంచానికి దుస్తులు నేర్పి, దారాల నడుమ తపస్సు చేసే చేనేత బ్రహ్మలు మన పద్మశాలీలు. మగ్గం చప్పుడులో సంగీతాన్ని వినే సృజనాత్మక మూర్తులు, దారాల అల్లికలో కలలను నేసే కళాకారులు మన నేతన్నలు. శ్రమనే నమ్ముకుని, చెమటనే రంగుగా మార్చి, **మిగతా2లో**

# ఆరు నెలల యుద్ధానికి ముగింపు

- ఇరాన్‌పై భారీ సైనిక దాడిని విరమించుకున్న ట్రంప్
- నేటి నుంచి కొత్తగా చర్చలు ప్రారంభమవుతాయని ప్రకటన
- హర్మూజ్ జలసంధి, అణు నిరాయుధీకరణపై ప్రధానంగా చర్చలు
- ట్రంప్ ప్రకటనతో పడిపోయిన అంతర్జాతీయ చమురు ధరలు

ఆరు నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే దిశగా అమెరికా కీలక నిర్ణయం తీసుకు ంది. ఇరాన్‌పై జరప తలపెట్టిన భారీ సైనిక దాడిని విరమి ంచుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రక టించారు. దీనికి

**మిగతా2లో**



# ఆ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరం



లాల్‌దర్వాజా PKOC-2 డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, కార్మికుల కుటుంబ సభ్యులకు, కార్మిక సంఘాల ప్రతినిధులకు, సింగరేణి అధికారులకు. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు **మిగతా2లో**

## ఫీజు బకాయిలు చెల్లించకపోతే మిలిటెంట్ పోరాటం



హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యాలయం ముట్టడికి బీసీ విద్యార్థి సంఘం పిలుపు

## ఇండోనేషియాలో ఘోర అగ్నిప్రమాదం



# రికార్డులు తారుమారు చేసి చీటింగ్ చేశాడని ఓర్వకల్ తాసిల్దారుపై కలెక్టర్ కి ఫిర్యాదు

**చనిపోయిన వ్యక్తి పేరిట తప్పుడు రికార్డులు సృష్టించి ఓర్వకల్లులో పెద్ద దందా!**

**రూ.12 లక్షల ఆస్తి అక్రమ 'మ్యుటేషన్'!**

**కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినందుకు "చేను తగలబెడతాం.. చంపేస్తాం" అని ఎమ్మార్వో బెదిరింపులు!**

**న్యాయం కోసం ఎస్పీని ఆశ్రయించిన బాధితుడు**

నంది పత్రిక కర్నూలు ( ఆగస్టు 3 ) : చట్టాన్ని రక్షించాల్సిన అధికారులే 'భూబకాసురులుగా' మారి అక్రమార్కులతో చేతులు కలిపిన ఘోర ఉదంతం ఓర్వకల్ రెవెన్యూ కార్యాలయంలో వెలుగు చూసింది. మూడేళ్ల క్రితం పరమపదించిన వ్యక్తి బతికే ఉన్నాడని తప్పుడు నివేదికలు సృష్టించి, బాధితుడైన జర్నలిస్ట్ +. మల్లికార్జున తండ్రికి చెందిన రూ. 12 లక్షల విలువైన భూమిని స్వాహా చేసిన దారుణం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.

**గ్రామసభలో దరఖాస్తు చేస్తే.. రికార్డుల్లో భూమి గాయబ్!**

కర్నూలు జిల్లా ఓర్వకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ +. మల్లికార్జున తండ్రి మద్దయ్య కు 2 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. తన తండ్రి భూమి సరిహద్దుల సర్వే కోసం మల్లికార్జున గ్రామసభలో దరఖాస్తు చేసుకున్నారు. ఎంతకాలమైనా స్పందన రాకపోవడంతో అనుమానం వచ్చి ఓర్వకల్ తహసిల్దార్ ఆఫీస్‌కు వెళ్లిన ఆయనకు మైండ్ బ్లాంక్ అయ్యే నిజం తెలిసింది. తన 2 ఎకరాల భూమిలో 1.04 ఎకరాల (1.4 సెంట్ల) భూమిని 'అనకల పుల్లయ్య' అనే ప్రైవేట్ వ్యక్తి పేరిట రెవెన్యూ అధికారులు అక్రమంగా (×శ్రీశ్రీవస్త్రుశ్రీ వీఝ్ఞఅశీఅ) మార్చేశారు!

**చనిపోయిన తండ్రితో 'సర్వే నోటీసు' నాటకం!**

అనుమానంతో బాధితుడు మల్లికార్జున సమాచార హక్కు చట్టం (=×) ద్వారా ఆధారాలు సేకరించగా అధికారుల అసలు కుట్ర బయటపడింది. ఆయన తండ్రి +. మద్దయ్య 05-10-2021న పరమపదించారు. కానీ ఎమ్మార్వో విద్యాసాగర్, ఎ=ా మహబూబ్ బాషా, సర్వేయర్లు కలిసి 2024 లో చనిపోయిన మద్దయ్యకు సర్వే నోటీసులు ఇచ్చామని, "నాకు సమయం లేదు, సర్వేకు రాలేను" అని మద్దయ్య చెప్పినట్లు అక్రమ నివేదికలు సృష్టించారు. దీనిపై బాధితుడు నిలదీయగా "మా వెనుక పెద్ద పెద్ద వాళ్లు ఉన్నారు, నువ్వేమీ చేయలేవు" అంటూ అధికారులు దౌర్జన్యానికి దిగారు.

**"పంట తగలబెడతాం.. ప్రాణాలు తీస్తాం!"**

ఈ అక్రమాలపై బాధితుడు మల్లికార్జున జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం, పత్రికల్లో వార్తలు రావడంపై తీవ్ర ఆగ్రహానికి గురైన ఎమ్మార్వో విద్యాసాగర్, పుల్లయ్యలు ఆయనను కార్యాలయానికి పిలిపించి బహిరంగంగా



బెదిరింపులకు దిగారు. "కలెక్టర్‌కు ఫిర్యాదులు ఎందుకు చేస్తున్నావు? మాట్లాడితే సెటిల్మెంట్ చేస్తాం. లేకపోతే మిగతా భూమి కూడా గుంజుకుంటాం.. చేనుపై పెట్రోల్ పోసి తగలబెట్టి నిన్ను చంపేస్తాం" అని హెచ్చరించారు.

**ఎస్పీ కార్యాలయం మెట్లెక్కిన బాధితుడు!**

తనకు, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని, ప్రభుత్వ రికార్డులను తారుమారు చేసి రూ. 12 లక్షల విలువైన భూమిని కాజేసిన తహసిల్దార్ బండవెంకటనాగ విద్యాసాగర్, ఎ=ా ఖ. మహబూబ్ బాషా, మండల సర్వేయర్ ఖ.ఎ. సుబ్బారెడ్డి, గ్రామ సర్వేయర్ వీణ. జహీర్ అహ్మద్, గ్రామ తలారులు =. విజయుడు, ఐ. తిరుపతయ్యలతో పాటు అనకల పుల్లయ్యపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బాధితుడు మల్లికార్జున కర్నూలు జిల్లా ఎస్పీకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

# నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు పూర్తి

నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందని వ్యాఖ్యానించారు. నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన రొబోటిక్ సర్జరీల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమని సీఎం పేర్కొన్నారు. ఇటీవలే రెండు వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను పూర్తి చేసిన నిమ్స్, ఇప్పుడు వెయ్యి రొబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవటం ద్వారా కొత్త రికార్డు నెలకొల్పిందని చెప్పుకొచ్చారు. వైద్య రంగంలో నిమ్స్ మరిన్ని మైలురాళ్లు సాధించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు.

# "ఎవరి సాయం లేకుండా ఎన్నికల అఫిడవిట్ నింపగలవా?"

తెలంగాణలో నిరుద్యోగుల పరిస్థితిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీపై సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. 'యూత్ డిక్లరేషన్' పేరిట కాంగ్రెస్ నిరుద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చిందని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి రెండేళ్లు కావస్తున్నా ఉద్యోగాల భర్తీ చేపట్టలేదని విమర్శించారు. ఉద్యోగాలు రాక తీవ్ర మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో సుమారు 20 వేల పోలీసు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం కేవలం 7 వేల పోస్టులకే నోటిఫికేషన్ విడుదల చేసిందని ఆరోపించారు. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. కనీసం 10 వేల పోస్టులు కూడా భర్తీ చేయలేదని విమర్శించారు. నోటిఫికేషన్లు ఇవ్వాలని నిరుద్యోగులు అడిగితే సీఎం రేవంత్ రెడ్డి "ఎండ్రిన్ తాగి చావండి" అన్నట్లుగా మాట్లాడటం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను 'క్రిమినల్ వేస్ట్' అని సీఎం రేవంత్ సంబోధించడం బాధాకరమని కేటీఆర్ పేర్కొన్నారు. దేశంలో అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తి రేవంత్ రెడ్డేనని ఆరోపిస్తూ "అసలైన క్రిమినల్ వేస్ట్ ఆయనే" అని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో రాజ్యాంగ ప్రతితో తిరిగే రాహుల్ గాంధీకి తెలంగాణ నిరుద్యోగుల సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన 24 హామీల్లో ఒక్కటీ అమలు కాలేదని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యార్హతపైనా కేటీఆర్ ప్రశ్నలు లేవనెత్తారు. ఆయన అసలు ఏం చదివారో కూడా అనుమానమేనని అన్నారు. ఎవరి సాయం లేకుండా ఎన్నికల అఫిడవిట్‌ను నింపగలరా? కనీసం ఒక్క ఉద్యోగ ఇంటర్వ్యూకైనా హాజరయ్యారా? అని ప్రశ్నించారు. విద్యార్థుల కష్టాలు రేవంత్‌కు ఏమాత్రం తెలియవని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరోనా, కేంద్ర నిధుల కొరత ఉన్నా రెండు లక్షలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల ఉద్యోగాలను ఎప్పుడు భర్తీ చేస్తుందో సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# రహదారుల అభివృద్ధే కుటమి ప్రభుత్వధ్యేయం







**మౌలికవసతుల కల్పనలో ప్రత్యేక చొరవ చేపడుతున్న ఎమ్మెల్యే శిరీషాదేవిలి**

**రూ; 183.51/- లక్షల వ్యయంతో బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

**దశాబ్దాల కాలం నాటి రవాణాకష్టాలకు శాశ్వత విముక్తి**

**రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**

విజయవాడ బ్యూరో చీఫ్ ఆగస్టు 3 నంది పత్రిక

రహదారుల నిర్మాణం లో ప్రాధాన్యత క్రమంలో ముందుకు సాగుతున్నామని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. నియోజక వర్గంలో పలు రహదారుల నిర్మాణానికి సోమవారం ఆమె శంకుస్థాపన చేశారు.ఆయా అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఆమెకు మండల పార్టీ అధ్యక్షులు పొత్తూరి కాంతా రెడ్డి, పల్లాల వెంకట రెడ్డిల సౌజన్యంలో సాదరస్వాగతం పలికారు. తొలుత వై.రామవరం మండలం గండేపల్లి నుండి సింహాద్రిపాలెం వరకు రూ; 49.01లక్షల వ్యయంతో మరియు గంగవరం మండలం మోహనపురం =&దీ రోడ్డు నుండి శరభ వరం వరకు రూ;134.50 లక్షల వ్యయంతో బీటీ రోడ్లు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారులి. పీఎం జన్మన్ నిధులతో చేపట్టే ఆయా నిర్మాణాలు కూటమి శ్రేణులు దగ్గరుండి పూర్తి నాణ్యతతో చేయించుకోవాలని సూచించారు. గుత్తేదారులు, నిర్మాణ పర్యవేక్షణ శాఖల వారు పూర్తి స్థాయిలో నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆయా నిర్మాణాల్లో ఎలాంటి నాణ్యత ప్రమాణాల లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా గత పాలకుల నిర్లక్ష్యంతో అధ్వానంగా మారన గ్రామీణ లింక్ రోడ్ల రూపురేఖలను మార్చడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఇప్పటికే చాలా మట్టుకు రవాణా వ్యవస్థకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిగా ప్రక్షాళన చేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని గ్రామాలకు అంతర్గత మరియు బాహ్య రవాణా సౌకర్యం కల్పించేలా చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేశారు. ప్రధాన కూడళ్ల నుండి గ్రామాలకు వెళ్లే మట్టి రోడ్లను బీటీరోడ్లుగా, అంతర్గత రహదారులను సిమెంట్ రోడ్లుగా మారుస్తున్నట్లు పేర్కొన్నారు. నాణ్యతా ప్రమాణాల్లో ఎక్కడా రాజీ పడకుండా, గడువులోగా పనులు త్వరితగతిన పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో స్వయంగా కూటమి శ్రేణులు పనిచేస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఆయా కార్యక్రమాల్లో పలు వినతులు రాగా స్పందించిన ఆమె సంబంధిత అధికారులు చరవాణీలో మాట్లాడి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**విధ్వంసం నుండి వికాసం వైపు నడిపిస్తున్న కూటమి ప్రభుత్వం**

అభివృద్ధిలో సుస్థిర బాటలు వేస్తున్న చంద్రన్న సర్కార్

గంగవరం , వై.రామవరం మండలాల్లో ఘనంగా ఇంటింటికీ తెలుగుదేశం విధ్వంసం నుండి వికాసం వైపు నడిపిస్తున్న చరిత్ర కూటమి ప్రభుత్వానికే సొంతమని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. గంగవరం మండలం మోహనపురం , శరభవరం మరియు వై.రామవరం మండలం గండేపల్లి , సింహాద్రిపాలెం గ్రామాల్లో సోమవారం తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి, పొత్తూరి కాంతరెడ్డిల ఆధ్వర్యంలో లిరెండేళ్ళ నమ్మకం, సంక్షేమం అభివృద్ధిపై "ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు పార్టీ శ్రేణులు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె ప్రతీ ఇంటింటికీ వెళ్ళి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పై క్షుణ్ణంగా కరపత్రాలు అందిస్తూ అవగాహన కల్పించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి రాజధాని లేని రాష్ట్రంగా తయారు చేసి నట్టేటముంచా రన్నారు. విపత్కర పరిస్థితుల్లో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు సారధ్యంలో దేశం గర్వించేలా అమరావతిని ఎకనామిక్ రీజియన్ గా మార్చిన ఘనత కూటమిదే అన్నారు. మేనిఫెస్టో లో ఇవ్వని హామీలు కూడా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. మాట ఇచ్చిన ప్రకారం ఎన్టీఆర్ సామాజిక భరోసా పించన్లు పెంచి అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించినట్లు పేర్కొన్నారు. 269 అన్నా క్యాంటీన్ లు ఏర్పాటు చేసి రూ;5/- లకే భోజనం అందిస్తున్న చరిత్ర మన కూటమి ప్రభుత్వానిదేనన్నారు. రాజముద్రతో పట్టదారు పాసుపుస్తకాలు అందించిన చరిత్ర తెలుగుదేశం ప్రభుత్వానిదే అన్నారు. గృహిణులకు సంవత్సరానికి దీపం పథకం ద్వారా అందించే 3 గ్యాస్ సిలిండర్ లు రాయితీలుపై చైతన్యం చేశారు. గత ప్రభుత్వం అమ్మవడి పథకం ద్వారా ఒక ఇంట్లో చదువుకునే అందరికీ అమలు చేస్తామన్న జగన్ కేవలం ఒక విద్యార్థికి మాత్రమే అమలు చేయడం సిగ్గుచేటన్నారు. కానీ కూటమి ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో కుటుంబంలో అందరి పిల్లలకు తల్లికి వందనం పథకం పూర్తి పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. చేనేతలకు, నాయి బ్రాహ్మణులకు ఉచితం విద్యుత్ అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. రైతన్న కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా, వగైరా అవసరమైన ఎరువులు సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులకు వారి వ్యవసాయ పనులు పెట్టుబడులకు అందజేసే అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం ద్వారా ఎలాంటి తారతమ్యం లేకుండా నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇవే కాకుండా అభివృద్ధిని కూడా పారదర్శకంగా అత్యంత వేగంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం కన్నా మెరుగైన పాలన అందిస్తున్న విధానాలపై చైతన్యం చేశారు. అలాగే సంక్షేమ పథకాలకు అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి ఆయా సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లకు ఆటో డ్రైవర్ సేవలో భాగంగా రూ;15000/- లు అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. అర్హత కలిగిన ఏ ఒక్క లబ్ధిదారు కూడా పథకాలకు దూరం కాకుండా ఆయా శాఖల అధికారులు అర్హులైన వారి జాబితా సిద్ధంచేసి ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఇప్పటికే 5 లక్షల గృహాలు పేదలకు అందించా మన్నారు. మత్స్యకారుల సేవలో భాగంగా ఏటా రూ;20,000/- లు అందిస్తున్నట్లు తెలిపారు. గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం రాయితీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. దివ్యాంగ శక్తి పథకం ద్వారా 31 లక్షల ప్రయాణాలు కల్పించినట్లు పేర్కొన్నారు. అలాగే ఆయా పథకాల్లో ఎక్కడ ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా ప్రతీ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అమలు చేసే బాధ్యతను తీసుకున్నట్లు స్పష్టం చేశారు. పలు సమస్యలపై ఆమెకు వినతులు రాగా స్పందించిన ఆమె ఆయా శాఖల అధికార యంత్రాంగానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి, వై.రామవరం మండల పార్టీ అధ్యక్షులు పొత్తూరి కాంతరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు ఈకా బుల్లికొండలు దొర, ప్రధాన కార్యదర్శి కనిగిరి సుభాష్, కుంజం చిన్నాలు దొర,, తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీపీ గొర్లె శ్రీకాంత్, మాజీ జడ్పీటీసీ పల్లాల వెంకటరమణ రెడ్డి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు కుంజం సిద్దు, రావడి పుష్పరాజ్, టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు ముచ్చకర్ల శివ,కింటుకూరి రాంబాబు, మద్దికొండ ప్రసాద్,

జి.చిన్నారావు, మాజీ జడ్పీటీసీ మద్దేటి వెంకటరెడ్డి, బొగ్గుల రెడ్డి, , పి .ఆదినారాయణ, బూత్ ఇంచార్జి బొగ్గుల సత్తిబాబు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, కూటమి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి నేతన్నల వైభవ శతకం

ా పద్మశాలి వేలు కదిలితే వస్త్రానికి రూపం వస్తుంది. తరతరాల సంస్కృతికి రూపునిస్తూ, నాగరిక ప్రపంచానికి దుస్తులు నేర్పి, దారాల నడుమ తపస్సు చేసే చేనేత బ్రహ్మలు మన పద్మశాలీలు. మగ్గం చప్పుడులో సంగీతాన్ని వినే సృజనాత్మక మూర్తులు, దారాల అల్లికలో కలలను నేసే కళాకారులు మన నేతన్నలు. శ్రమనే నమ్ముకుని, చెమటనే రంగుగా మార్చి, దారపు పోగులతో సమాజానికి శోభను ఇచ్చే పద్మశాలి సోదరుల నైపుణ్యానికి సరిసాటి ఈ ప్రపంచంలోనే లేదు. ఆనాడు సిరిసిల్ల సృష్టికర్తలు అగ్గిపెట్టెలో పట్టే చీరను నేసి ప్రపంచాన్ని మూగబోయేలా చేస్తే... ఈనాడు సిరిసిల్ల పద్మశాలి తేజం వెల్ది హరిప్రసాద్ గారు కేవలం 170 నిమిషాల్లో మరమగ్గానికి సైతం సరిసమానమైన వేగంతో, అగ్గిపెట్టెలో పట్టే చీరను నేసి అద్భుతాన్ని ఆవిష్కరించారు. విశ్వవ్యాప్తంగా తెలంగాణ పద్మశాలి ప్రతిభను చాటి చెప్పారు. పవర్ లూమ్ వేగానికి, హ్యాండ్ లూమ్ నైపుణ్యానికి నడుమ గెలిచింది యంత్రం కాదు... మన వెల్ది హరిప్రసాద్ గారి అసాధారణ అంకితభావం. ఈ అపూర్వ ఘనత సాధించి సిరిసిల్ల కే గర్వకారణంగా నిలిచిన చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్‌ను సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు దూడం శంకర్, మండల సత్యం, గుండ్లపల్లి పూర్ణ, బొల్లి రామ్మోహన్ తదితరులు పాల్గొని హరిప్రసాద్‌ను శాలువాలతో సత్కరించి, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కేవలం 170 నిమిషాల వ్యవధిలోనే అగ్గిపెట్టెలో పట్టే చీరను అత్యంత వేగంతో తయారు చేయడం పద్మశాలి సమాజానికే కాకుండా మొత్తం చేనేత రంగానికే గర్వకారణమని నాయకులు కొనియాడారు. వేలి చివరలతో విశ్వాన్ని జయించే కళా నైపుణ్యం మీది హరిప్రసాద్ గారూ, అగ్గిపెట్టెలో చీరను అమర్చే అద్భుత సృజన మీది, కష్టాన్నే నమ్ముకుని కళకు ఊపిరి పోసే త్యాగం మీది. మీ చేతి మగ్గంపై పుట్టిన ప్రతి పోగులో ఒక చరిత్ర ఉంది, మీరు నేసిన ప్రతి వస్త్రంలో ఒక సంస్కృతి ఉంది. సాంకేతికత ఎంత పెరిగినా, యంత్రాలు ఎన్ని వచ్చినా పద్మశాలి చేతి ముద్ర పడితేనే వస్త్రానికి నిండుతనం వస్తుంది. మీ శ్రమకు సలాం,

# ప్లాస్టిక్ కరెన్సీ వచ్చాక పేపర్ నోట్లు బ్యాన్..!

ప్లాస్టిక్ కరెన్సీ నోట్లపై కేంద్రం నుంచి మరో అప్డేట్ వచ్చింది. ఆర్బీఐ త్వరలో ప్లాస్టిక్ నోట్లను ప్రవేశపెట్టేందుకు రెడీ అవుతోంది. అయితే ఇవి అందుబాటులోకి వచ్చాక పేపర్ కరెన్సీ ఏమవుతుందనే ప్రశ్నలు చాలామందిలో వస్తున్నాయి. వీటిని రద్దు చేస్తారా అనే వార్తలు వస్తున్నాయిప్లాస్టిక్ కరెన్సీ నోట్లను త్వరలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. గతకొద్ది రోజుల క్రితం ఆర్బీఐ ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో పాలిమర్‌తో కూడిన ప్లాస్టిక్ నోట్లను త్వరలో ప్రవేశపెట్టేందుకు ఆర్బీఐ సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు ఇప్పటికే పాలిమర్ షీట్ల కోసం అంతర్జాతీయ కంపెనీల నుంచి ఆర్బీఐ టెండర్లను ఆహ్వానిస్తోంది. టెండర్లు ఖరారు అయిన తర్వాత ప్లాస్టిక్ నోట్ల ప్రింటింగ్ మొదలుకానుందని తెలుస్తోంది. కొన్ని సంవత్సరాల క్రితం ఆర్బీఐ ఈ ప్రాజెక్టును చేపట్టగా.. ఏటీఎంలలో సాంకేతిక కారణాల వల్ల నిలిపివేసింది. ఇప్పుడు మరోసారి పైలట్ ప్రాజెక్టుగా ప్లాస్టిక్ నోట్లను తీసుకొచ్చే ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ ఏడాది ఆఖరు లేదా వచ్చే ఏడాదిలో వీటిని మనం చూడవచ్చు.వచ్చే ఏడాది నుంచి చలామణిలోకి.. అయితే వచ్చే ఏడాది ప్లాస్టిక్ కరెన్సీ నోట్లను ఆర్బీఐ చలామణిలోకి తీసుకురానుంది తెలుస్తోంది. ఈ క్రమంలో ఓ వార్త ఆందోళన కల్గిస్తోంది. ప్లాస్టిక్ నోట్లు అందుబాటులోకి తీసుకొచ్చాక ప్రస్తుతం అమల్లో ఉన్న పేపర్ కరెన్సీని ఆర్బీఐ నిలిపివేస్తుందా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ క్రమంలో ఆ వార్తలపై కేంద్రం స్పష్టతిచ్చింది . ప్రస్తుతానికి పేపర్ కరెన్సీ నోట్లను నిలిపివేసే ప్రతిపాదన తమ వద్ద లేదని కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఆర్థికశాఖ సహాయమంత్రి దీని గురించి ప్రకటన చేశారు. ప్లాస్టిక్ కరెన్సీ అందుబాటులోకి వచ్చాక కూడా కాగితపు కరెన్సీ కూడా చలామణిలో కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు తమ వద్ద ఉన్న పేపర్ కరెన్సీని మార్చుకోవాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారు.

# ఇండోనేషియాలో ఘోర అగ్నిప్రమాదం

ఇండోనేషియాలో ఘోర పడవ ప్రమాదం సంభవించింది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ ఫెర్రీలో అగ్నిప్రమాదం చోటుచేసుకోవడంతో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 41 మంది గల్లంతయ్యారు. మదురా దీవి సమీపంలో ఆదివారం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో పడవలో మొత్తం 271 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నట్లు సమాచారం. 'కెఎంపీ ముతియారా సెంటోసా-2' అనే ప్యాసింజర్ ఫెర్రీ ఆదివారం ఉదయం సురబాయలోని తంజుంగ్ పెరాక్ పోర్ట్ నుంచి దక్షిణ సులవేసిలోని మకస్సర్‌కు బయలుదేరింది. మార్గమధ్యలో మదురా దీవి సమీపానికి చేరుకోగానే పడవలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే సురబాయ సెర్చ్, రెస్క్యూ కార్యాలయ అధికారులు, సమీపంలోని ఇతర నౌకల్లోని సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదం నుంచి ఇప్పటివరకు 225 మందిని సహాయక బృందాలు సురక్షితంగా కాపాడి ఒడ్డుకు చేర్చాయి. ఐదు మృతదేహాలను వెలికితీశారు. గల్లంతైన మిగతా 41 మంది ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

# ఫీజు బకాయిలు చెల్లించకపోతే మిలిటెంట్ పోరాటం

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఎంపీ ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. బకాయిల చెల్లింపులో జాప్యం కొనసాగితే మిలిటెంట్ పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. బీసీ విద్యార్థి సంఘం సోమవారం హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల గురించి ప్రశ్నిస్తే తాను ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నానని, కాబట్టి ఏపీలోనే పోరాటం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించడం బాధాకరమని ఆర్.కృష్ణయ్య విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా కొంత బకాయి ఉన్నప్పటికీ అక్కడ అమలవుతున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం మెరుగ్గా ఉందని అన్నారు. విద్యార్థుల పూర్తి ఫీజును అక్కడ ప్రభుత్వం భరిస్తోందని చెప్పారు. తెలంగాణలో మాత్రం ఇంజినీరింగ్ విద్యార్థులకు రూ.35 వేలు, డిగ్రీ విద్యార్థులకు రూ.15 వేలు మాత్రమే ఇస్తున్నారని విమర్శించారు.

# కరువు కోరల్లో రాయలసీమ...

## శ్రీశైలం ప్రాజెక్టు జల సంరక్షణపై తక్షణ చర్యలు చేపట్టాలి

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి జలవనరుల శాఖ కర్నూలు చీఫ్ ఇంజనీర్ ద్వారా రాయలసీమ సాగునీటి సాధన సమితి విజ్ఞప్తి**

**"శ్రీశైలం ప్రాజెక్టులో సంరక్షించే ప్రతి టీఎంసీ... రాయలసీమ తాగునీటి భద్రతకు, రైతాంగ మనుగడకు శ్రీరామరక్ష."**

**బొజ్జా దశరథ రామిరెడ్డి, అధ్యక్షులు, రాయలసీమ సాగునీటి సాధన సమితి.**



**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 3 ( నంది పత్రిక )** తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్న రాయలసీమలో తాగునీరు, పశువుల తాగునీరు, ఆరుతడి పంటలకు కనీస లైఫ్ సేవింగ్ ఇరిగేషన్ అందించేందుకు శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణలో జల సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, కర్నూలు జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేసింది. సోమవారం నంద్యాల సమితి కార్యాలయంలో ఈ మేరకు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా బొజ్జా మాట్లాడుతూ.. కృష్ణా జలాల నిర్వహణలో శ్రీశైలం జలాశయం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రస్తుత కరువు పరిస్థితుల్లో జాతీయ జల విధానం, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం2014, బచావత్ ట్రిబ్యునల్ మార్గదర్శకాలు, శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ నియమావళి ప్రకారం తాగునీటికి మొదటి ప్రాధాన్యం ఇవ్వడం, తదుపరి పశువుల తాగునీరు, అనంతరం ఆరుతడి పంటలకు కనీస లైఫ్ సేవింగ్ ఇరిగేషన్ అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు.

గత వర్షాకాలంలో శ్రీశైలం జలాశయానికి 2,000 టీఎంసీలకు పైగా వరద జలాలు వచ్చినప్పటికీ, విద్యుత్ ఉత్పత్తి పేరుతో పెద్దఎత్తున నీటిని దిగువకు విడుదల చేయడం వల్ల జల సంరక్షణకు భంగం కలిగిందని, దాని ప్రభావమే ప్రస్తుతం రాయలసీమ ఎదుర్కొంటున్న తీవ్రమైన తాగునీటి, సాగునీటి సంక్షోభానికి ప్రధాన కారణమని అన్నారు.

**ప్రాధాన్యతగా చేపట్టాల్సిన కార్యాచరణ**

ప్రస్తుత కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ఈ చర్యలు చేపట్టాలని సమితి కోరింది.

1.) మల్యాల ఎత్తిపోతల పథకం ద్వారా హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టుకు వెంటనే నీటిని పంపింగ్ చేయాలి.

2.) పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా ఎస్ఆర్బీసీ, కేసీ కెనాల్, తెలుగు గంగ, గాలేరునగరి ప్రాజెక్టుల పరిధిలోని రిజర్వాయర్లు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, గ్రామీణ చెరువులకు తక్షణమే నీటిని విడుదల చేయాలి.

3.) తాగునీరు, పశువుల తాగునీరు, ఆరుతడి పంటలకు అవసరమైన కనీస లైఫ్ సేవింగ్ ఇరిగేషన్ అందేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలి.

**కృష్ణా డెల్టాకు ప్రత్యామ్నాయాలు... శ్రీశైలానికి జల సంరక్షణ**

కృష్ణా డెల్టా అవసరాల కోసం పట్టిసీమ, పులిచింతల వంటి ప్రత్యామ్నాయ నీటి వనరులను గరిష్ఠ స్థాయిలో వినియోగిస్తూ, శ్రీశైలం జలాశయం నుంచి అనవసర నీటి విడుదలను తగ్గించాలని సమితి సూచించింది. ప్రతి టీఎంసీ నీటిని భవిష్యత్ తాగునీటి అవసరాలు, కరువు పరిస్థితులు, రాయలసీమకు చట్టబద్ధంగా కేటాయించిన జలహక్కులను దృష్టిలో ఉంచుకుని శాస్త్రీయంగా నిర్వహించాలని కోరింది.

**ప్రాంతీయ న్యాయం కోసం జల సంరక్షణే మార్గం**

రాయలసీమ ప్రజల తాగునీటి భద్రత, పశుసంపద పరిరక్షణ, రైతుల జీవనోపాధి రక్షణ రాష్ట్ర ప్రభుత్వ అత్యున్నత బాధ్యత అని సమితి పేర్కొంది. అందువల్ల "శ్రీశైలం జల నిర్వహణలో జల సంరక్షణే ప్రధాన విధానం" అనే సూత్రాన్ని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని బొజ్జా విజ్ఞప్తి చేసారు

"ఈరోజు శ్రీశైలంలో సంరక్షించే ప్రతి టీఎంసీ నీరు రేపటి రాయలసీమ తాగునీటి భద్రతకు, రైతాంగ మనుగడకు, పశు సంపద రక్షణకు, ప్రాంతీయ న్యాయానికి భరోసా అవుతుంది. అందువల్ల కృష్ణా డెల్టాకు ప్రత్యామ్నాయ నీటి వనరులను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ, శ్రీశైలం జలాశయంలో గరిష్ఠ స్థాయిలో జల సంరక్షణ చేపట్టే విధానాన్ని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి" అని బొజ్జా దశరథ రామిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో కర్నూల్ సివిల్ జడ్జ్, తిరుపతి అడిషనల్ ఎస్పీ రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు

**-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**





**పాణ్యం. నంది పత్రిక. ఆగస్టు 03.** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామాల్లో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి సన్నిధిలో కర్నూల్ సివిల్ జడ్జ్ దంపతులు ఎస్.అనిల్ కుమార్, అనూష, తిరుపతి అడిషనల్ ఎస్పీ రాజగోపాల్ రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ సిబ్బంది ఆలయ మర్యాదలైన పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు పలు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపము నందు తిరుపతి అడిషనల్ ఎస్పీ మరియు కర్నూల్ సివిల్ జడ్జి దంపతులకు శాలువాలు, శేష వస్త్రములు, పూలమాలతో ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదం, ప్రతిమ, కంకణ ధారణ చేసి వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు క్రిష్ణయ్య స్వామి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

**సిపిఐ, ఏఐకేఎస్ నాయకుల డిమాండ్**

**భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), ఆంధ్రప్రదేశ్ రైతు**



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** సంఘం (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు రైతుల సమస్యలపై ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అసిస్టెంట్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి టి. వీరేష్, మండల కార్యదర్శి కల్లుబావిరాజు, ఏఐకేఎస్ నియోజకవర్గ కార్యదర్శి బసాపురం గోపాల్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో కురిసిన వర్షాల నేపథ్యంలో కర్నూలు జిల్లాలో రైతులు లక్షలాది ఎకరాల్లో పత్తి, కంది, వేరుశనగ, ఉల్లి, ఆముదం, జొన్న, సజ్జ తదితర పంటలను సాగు చేశారని తెలిపారు. అయితే పంటలు మొలక దశలోనే వర్షాభావం కారణంగా వాడిపోయి ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ప్రస్తుతం వర్షాలు కురిసినా ఆ పంటలు కోలుకొని దిగుబడి ఇచ్చే పరిస్థితి లేదని పేర్కొన్నారు.రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు, బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని విత్తనాలు, ఎరువులు, సాగు ఖర్చుల కోసం భారీగా పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్టపోయారని, వారి చేతికి చిల్లిగవ్వ కూడా వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో పంటల పరిశీలన నిర్వహించామని, జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్నట్లు స్పష్టమైందని తెలిపారు. రైతులు తీవ్ర ఆవేదన, ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. అందువల్ల కర్నూలు జిల్లాలోని అన్ని మండలాలను వెంటనే కరువు మండలాలుగా ప్రకటించి, అత్యవసర కరువు సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.50,000 నష్టపరిహారం అందించాలని రైతులకు బ్యాంకుల్లో ఉన్నటువంటి అన్ని బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని కోరారు లేనిపక్షంలో సిపిఐ పార్టీ రైతు సంఘం ఏఐకేఎస్ ఆధ్వర్యంలో రైతులను కార్యకర్తలను కలుపుకొని దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ మండల సహాయ కార్యదర్శులు కే రమేష్ కుమార్ కొత్తూరు గంగన్న డి హెచ్ పి ఎస్ నియోజకవర్గ కార్యదర్శి ఏ విజయ్ కుమార్ ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి జి అంజి గౌడ్ ప్రజానాట్యమండలి నాయకులు శివరాములు సిపిఐ నాయకులు హనుమంతు ఈరన్న రాము అర్జును రంగన్న తదితరులు పాల్గొనడం జరిగింది

# దళితవాడల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.





**ఎపి. రైతుసంఘం ఆధ్వర్యంలో.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వినతిపత్రం అందజేత.**

**బేతంచెర్ల ఆగస్టు 3 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలంలోని ఆర్.ఎస్. రంగాపురం, అంబాపురం, గొర్లగుట్ట, కొమ్మురు కొట్టాల,ముద్దవరం మండలంలోని తదితర గ్రామాల దళితవాడలను, ఏపీ. రైతు సంఘం నాయకులు సందర్శించి, అక్కడి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు దళితవాడలలో నెలకొన్న మౌలిక సదుపాయాల కొరతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బేతంచెర్ల మండల తహసీల్దార్ నాగమణికి,ఎంపీడీవో ఫజల్ రాహెమాన్ కు ,బేతంచెర్ల నగర పంచాయితీ కమిషనర్ డి.హరిప్రసాద్ కు, సోమవారం నాడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలోభాగంగా,దళితవాడలలో నెలకొన్న సమస్యలను వివరిస్తూ సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. ఆర్ఎస్.రంగాపురం గ్రామంలో దళితుల స్మశాన వాటికను అభివృద్ధి చేయడం, ప్రభుత్వ జి.ఓ.నెం.1235 ప్రకారం రెండు ఎకరాల భూమిని కేటాయించడం, స్మశానానికి రహదారి నిర్మించడం,విద్యుత్ ట్రాన్స్ ఫారం రోడ్ పక్కేనే ఉన్నదని, కరెంట్ స్తంబానికి అతి తక్కువ ఎత్తులో బిగించిన ఫీజు బాక్స్ వల్ల, ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్నదని, వెంటనే ట్రాన్స్ ఫారం ఎత్తుపెంచాలని, రోడ్ ప్రక్కన ఉన్న స్తంబానికి అమర్చిన ఫీజు బాక్స్ ఎత్తు పెంచాలని,ముద్దవరం గ్రామంలో కొత్త స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని, అంబాపురం, రంగాపురం దళిత వాడాలలో మహిళలకు ప్రజా మరుగుదొడ్లు నిర్మించడం, పనిచేయని వీధి దీపాలను వెంటనే వెలిగించడం, డ్రైనేజీ కాలువలను శుభ్రపరచడం, తాగునీరు,రోడ్లు,పారిశుద్ధ్యం, విద్యుత్ తదితర మౌలిక వసతులను కల్పించాలని వినతిపత్రంలో కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన అధికారులు సమస్యలను పరిశీలించి సంబంధిత శాఖల ద్వారా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం.మధు శేఖర్ మాట్లాడుతూ దళితవాడల ప్రజలకు కనీస మౌలిక వసతులు కూడా అందకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఒక మనిషి జీవితంలో చివరి ప్రయాణం కూడా గౌరవ ప్రదంగా సాగేందుకు అవసరమైన స్మశాన వాటికలు, రోడ్ సౌఖర్యం లేకపోవడం అత్యంత బాధాకర మన్నారు. దళిత వాడలలో పారిశుద్ధ్య లోపం, డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాలు వెలగక పోవడం, మహిళలకు మరుగుదొడ్లు లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి,దళిత వాడల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో, దళితవాడల ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు సి.మద్దిలేటి స్వామి, రైతు సంఘం నాయకులు డి.రాజు, దళిత నాయకులు జె.మద్దిలేటి, బి.బాలశేఖర్, ఎస్.రామాంజనేయులు, బి.గాంధీ, రామళ్ల కోట మద్దయ్య, నాగరాజు, రంగాపురం నాగరాజు, పాలకొల్లు సురేష్ మధు, తదితరులు పాల్గొన్నారు.

## కడపలో యువజన కాంగ్రెస్ కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం..

**అమిత్ షా దిష్టిబొమ్మ దహనానికి యత్నం.. పోలీసులతో తోపులాట!**



ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన దాడికి నిరసనగా కడప నగరంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు, కడప జిల్లా యువజన కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా కడప జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నంది మండలం వెంకటసుబ్బయ్య , రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, సయ్యద్ ఖాజా మైనుద్దీన్ సంయుక్తంగా మాట్లాడారు. ప్రజాస్వామ్యబద్ధంగా చేపట్టిన నిరసన ప్రదర్శనను పోలీసులు బలవంతంగా అడ్డుకోవడాన్ని, నిరసన స్థలాన్ని రణరంగంగా మార్చడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.అంతకుముందు, జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ ముట్టడికి సిద్ధమైన కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు. ఈ క్రమంలో అమిత్ షా దిష్టిబొమ్మను తగులబెట్టేందుకు ప్రయత్నించగా, అక్కడ ముందస్తుగా మోహరించిన భారీ పోలీస్ బలగాలు వారిని అమాంతం అడ్డుకున్నాయి.పోలీసులు దిష్టిబొమ్మను లాక్కోవడానికి ప్రయత్నించడంతో ఇరువర్గాల మధ్య తీవ్రస్థాయిలో తోపులాట జరిగి, ఘర్షణ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఉన్న నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ, పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం అణచివేత రాజకీయాలకు పాల్పడుతోందని మండిపడ్డారు.

**ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ డిమాండ్లను స్పష్టం చేశారు.**

1.విద్యార్థులపై దాడికి బాధ్యత వహిస్తూ హోంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి. 2.దాడికి పాల్పడిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. 3.గాయపడిన విద్యార్థులకు కేంద్రం క్షమాపణ చెప్పాలి. 4.కేంద్ర హోంమంత్రి అమిత్ షా తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ డిమాండ్లను నెరవేర్చకపోతే రాబోయే రోజుల్లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువతను ఐక్యం చేసి కేంద్ర ప్రభుత్వ పతనాన్ని శాసిస్తారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పాలగిరి శివ ,అబ్బాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోటపాటి లక్ష్మయ్య, సిరాజుద్దీన్, కేకేసి జిల్లా చైర్మన్ దాసరి శ్రీనివాసులు, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ శీలం గంగయ్య, కాంగ్రెస్ పార్టీ కోశాధికారి పాలెం హరిప్రసాద్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కరీముల్లా, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సిద్ధిక్, కేకేసి నగర చైర్మన్ షామీర్ హుస్సేన్, నగర నాయకులు షేక్ జాబీర్ అలీ, సర్దార్ పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి రైతుకు భూమిపై పూర్తి హక్కులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం







**రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌లి కానాలలో ఘనంగా "మీ భూమి - మీ హక్కు" కార్యక్రమం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్, జేసీ జి.సూరజ్ ధనుజయ్**

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 03 ( నంది పత్రిక )** నంద్యాల మండలం కానాలలో "మీ భూమి – మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ జి.సూరజ్ ధనుజయ్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ లబ్ధిదారులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను స్వయంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి రైతుకు భూమిపై పూర్తి హక్కులను కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని, పారదర్శకమైన విధానంలో ఈ పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ పట్టాదారు పాస్ పుస్తకాల ద్వారా రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సులభంగా పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో విశ్వనాథ్, ఎమ్మార్వో శ్రీవాణి , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి , నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పిట్టల మదర్సా , సొసైటీ డైరెక్టర్ బాలమదిలేటి, మాజీ సర్పంచ్ పిడి ఉసేని, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బాబు, మండల జనరల్ సెక్రెటరీ పిట్టల అనీఫ్, బుగ్గ రామేశ్వరం టెంపుల్ చైర్మన్ కిరణ్ కుమార్ రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సాయిబాబా, ఉప్పు వెంకటేశ్వర్లు, మెహతాబ్, శ్రీనివాసులు, ప్రేమ్ నాథ్ రెడ్డి, నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి, జిల్లా పార్టీ కార్యాలయ సెక్రటరీ రాజేష్ (బుజ్జి), పోలూరు సొసైటీ చైర్మన్ చంద్రమౌళి రెడ్డి , వెంకటేశ్వర్ రెడ్డి మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, గ్రామ ప్రజలు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దేశ సమైక్యత సమగ్ర అభివృద్ధి సాధనే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగస్టు 6 నుండి 15 వరకు ప్రచార పాదయాత్రలు

**సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కరపత్రాల విడుదలలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పి.వి రమణ.**



**బద్వేల్ ఆగస్టు 2నంది పత్రిక :** ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలు ఇచ్చి ప్రజలు, ప్రజా సమస్యలు పూర్తిగా పక్కకు నెట్టి కుల మతాల మధ్య వైశ్యమ్య రాజకీయాలు చేస్తూ స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థలను శాసిస్తూ, ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా నిరంకుశ పాలన సాగిస్తున్న బిజెపి విధానాలను నిరసిస్తూ ఆగస్టు 6 నుండి 15 వరకు ప్రచార జాతాలు, పాదయాత్రలు, సెప్టెంబర్ 1న జరుగు చలో ఢిల్లీ జయప్రదం చేయాలని పి పి కుంట ఏ బి బర్ధన్ నగర్ లో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పి.వి రమణ కరపత్రాలు విడుదల చేసి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, నల్లదానం వెలికితీత, దేశీయత, మేక్ ఇండియా, జన్ధన్ యోజన, ధరల స్థిరీకరణ నిధి , సమగ్రాభివృద్ధి వంటి ఎన్నికల వాగ్దానాలు అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు అయినా అమలు చేయడంలో ఘోరంగా విఫలమైన బిజెపి సర్కార్ ప్రజలో ప్రజా సమస్యలను పూర్తిగా పక్కకు నెట్టి కులం పేరుతో మతం పేరుతో ప్రాంతం పేరుతో భావం పేరుతో భాష పేరుతో వైశ్యమ్మ రాజకీయాలకు పాల్పడుతూ దేవుడి పేరుతో దేశభక్తి పేరుతో రాజకీయ లబ్ధికి వాడుకుంటూ సిబిఐ ఈడి లాంటి స్వతంత్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ ఇటు ఎన్నికల కమిషన్ ను, ఆటో న్యాయస్థానాలను కూడా ప్రభావితం చేస్తూ బిజెపి ఇతర రాష్ట్రాలపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ భారత రాజ్యాంగానికి తూర్పు పొడుస్తూ, ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూనీ చేస్తూ, నిరంకుశ పాలనకు నిస్సిగ్గుగా ప్రకటిస్తోందని వారు విమర్శించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని నమ్మబలికిన నరేంద్ర మోడీ ప్రతి ఏటా విత్తనాలు ఎరువులు పురుగుమందులు పెట్టుబడుల భారాన్ని పెంచుతూ రాయితీలను కుదిస్తూ కనీస మద్దతు ధరపై కనికరం చూపకుండా, గిట్టుబాటు ధరకు చట్టబద్ధత కల్పించకుండా, అతివృష్టి అనావృష్టితో అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు రుణ విముక్తుల్ని చేయడానికి ససేమిరా అంటూ సాగు చట్టాల పేరుతో వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టి రైతులను కట్టు బానిసలుగా మార్చాలని చూస్తున్నారన్నారు.స్వాతంత్రానికి పూర్వం నుండి శ్రమజీవుల రక్త మాంసాలతో నిర్మితమైన ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కటొక్కటిగా తెగ నమ్ముతూ కార్మిక చట్టాలను సమూలంగా మార్పులు చేసి శ్రమదోపిడీకి ద్వారాలు తెరిచారన్నారు. విద్యారంగానికి తగినన్ని నిధులు కేటాయించకుండా ఒక పక్కా ప్రణాళికతో కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి, కార్పొరేటు సంస్థలపై ఆధారపడే స్థితికి నెట్టారన్నారు. యూనివర్సిటీలకు నిధులు నియామకాలు చేపట్టకుండా రాష్ట్రాలకు ఉన్న హక్కులు అవకాశాలను కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి తెచ్చి ఆర్ఎస్ఎస్ ఐడియాలజీని ఎక్కించాలన్న చూస్తున్నారన్నారు. వరుస పేపర్ లీకేజీలతో ప్రభుత్వ మీద నమ్మకం కోల్పోయే విధంగా వ్యవహరిస్తున్నారని, లక్షలాదిమంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న వారిని అరికట్టడంలో విఫలమైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలన్న ప్రజల డిమాండ్ ను పెడచెవిన పెట్టిన కేంద్ర ప్రభుత్వం నైతిక విలువలకు సమాధి కడుతుందన్నారు.

మహిళలను గౌరవిస్తాం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తామంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన నేతలు డీ లిమిటేషన్ , మహిళా బిల్లుకు ముడిపెట్టి చట్టసభల్లో 33 .3శాతం రిజర్వేషన్ బిల్లు వీగిపోయేటట్లు చేసిందన్నారు. వీరు ఏలుబడిలో మైనర్ బాలికలకు, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, బాబాల పేరుతో, మంత్రాల పేరుతో మూఢవిశ్వాసాలను పెంచి పోషిస్తున్నది అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల హక్కులు అడుగడుగునా కాలరాస్తూ ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలవారీగా జనగణనలో కుల గణన నిర్వహించాలని ఒకవైపు ఉద్యమం సాగుతుంటే అందుకు భిన్నంగా ఎస్ ఐ ఆర్ పేరుతో ఆయా వర్గాలను అణచివేయాలని చూస్తోందన్నారు.ఒకే నోటు, ఒకే పన్ను ద్వారా దేశ అభివృద్ధి జరుగుతుందని అందుకోసం డిమానిటైజేషన్, జిఎస్టి తెచ్చిందని ఈ రెండింటి వల్ల ప్రజలకు అదనంగా ఒరిగిందేమీ లేదని దేశంలో కావలసినన్ని సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు సమృద్ధిగా ఉన్నప్పటికీ వాటిని మానవ వనరులకు అనుసంధానించి ఉత్పాదక రంగంలో యువత ను భాగస్వామ్యం చేసి తలసరి ఆదాయాన్ని పెంచి ప్రపంచ దేశాలతో విద్యా వైద్యం ఉద్యోగ ఉపాధి పారిశ్రామిక రంగం వ్యవసాయ రంగం పర్యాటక రంగం పోటీపడే విధంగా పరిశోధనలు అభివృద్ధికి అవసరమైన నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం చేస్తూ సంపదనంతా కొంతమంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకరించి వారి ఆదాయాన్ని జాతీయ ఆదాయంగా చూపిస్తూ ప్రపంచ దేశాలలో వారిని అపర కుబేరులతో పోటీ పడేందుకు ప్రభుత్వమే వారికి ఎర్ర తివాచీ పరిచి మద్దతు పలుకుతుందన్నారు. సంపద సృష్టిలో భాగస్వామ్యమైన శ్రమజీవులకు సంపద పంపిణీ చేయకుండా ఉన్నవాడికి లేనివాడికి అంతరాన్ని పెంచు ఆకలి పేదరికం దారిద్రం నిరుద్యోగం నిరక్షరాస్యతను యధావిధిగా కొనసాగిస్తుందన్నారు. కోతలో వాతలు ప్రజల పైన, ఆదాయం అంబానీ ఆదానీలకు దోచిపెట్టడం వరకే పరిమితం కాకుండా దేశంలో సకల సమస్యల పరిష్కారానికి అయోధ్యలో రామ మందిరం నిర్మాణమే ఏకైక శరణ్యమని మాట్లాడిన మనువాదులు అయోధ్యలో వసువులైన డబ్బులు, వెండి, బంగారం అపహరించిన ఇంటి దొంగలను ఎందుకు పట్టుకోరని వారు నిలదీశారు.రాష్ట్రానికి రావలసిన హక్కులు అవకాశాలు విభజన హామీలు అమలు వంటి విషయాలపై నిలదీయలేని డబల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకుంటున్న చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయలసీమ ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం పూర్తి, రాష్ట్ర రాజధాని నిర్మాణం, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం వంటి వాటిపై డబల్ ఇంజన్ సర్కార్ కూడా సాధించుకోకపోతే ఇంకెప్పుడు సాధిస్తారని వారు సూటిగా ప్రశ్నించారు.ప్రశ్నించడం కోసమే పుట్టిన జనసేన అధికారాన్ని పంచుకున్న తర్వాత ప్రశ్నించిన రావణ్ పై ఎందుకు కక్షగట్టి పోలీస్ కేసులు పెట్టి హింసకు పాల్పడుతోందని వారన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాం ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టెందుకు , దేశ సమగ్రత సమైక్యత కోసం ఆగస్టు 6 నుండి 15 వరకు ప్రచార, పాదయాత్రలు, సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమం ద్వారా నిరంకుశ ప్రభుత్వ మెడలు వంచి దేశం కోసం జాతిని ఏకం చేసే కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏబి బర్ధన్ నగర్ శాఖా కార్యదర్శులు ఎస్ వెంకటయ్య ఎన్ ఓబులేసు కమిటీ సభ్యులు గురయ్యా శివ వెంకటేశు సుబ్బరాయుడు రాజేష్ పెంచలయ్య ఓబులమ్మ లక్ష్మమ్మ సుప్రజ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాడు మండల నూర్ భాషా (దూదేకుల) నూతన కమిటీ ఘనంగా ఏర్పాటు





**"గుర్తింపు ఇచ్చే పార్టీకే మా మద్దతు"..**
**స్థానిక సంస్థల ఎన్నికల్లో నూర్ భాషా ఓట్లే కీలకం**
**రాజకీయ పార్టీలకు సంఘం నేతల స్పష్టమైన హెచ్చరిక**

**మర్రిపాడు, ఆగస్టు 03 నంది పత్రిక :** నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్ నం. 157/2015 ఆధ్వర్యంలో మర్రిపాడు మండల నూర్ భాషా (దూదేకుల) సంక్షేమ సంఘం నూతన మండల కమిటీ ఎన్నికలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులుగా షేక్ మహబూబ్ సాహెబ్, షేక్ హుస్సేన్ పీరాలను ఎన్నుకోగా, మండల అధ్యక్షుడిగా షేక్ మహబూబ్ బాషాను మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా మీడియా కోఆర్డినేటర్‌గా షేక్ ఖాదర్ భాషా, మండల కన్వీనర్‌గా షేక్ నాయబ్ రసూల్, మండల యూత్ కమిటీ అధ్యక్షుడిగా షేక్ నాయబ్ రసూల్, కోశాధికారిగా నాగూర్ భాషా, ఉపాధ్యక్షులుగా దస్తగిరి, మస్తాన్, హజరత్తులను ఎంపిక చేశారు. అదే కార్యక్రమంలో మహిళా కమిటీ, మండల యూత్ కమిటీలను కూడా ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ ఖాదర్ భాషా, జిల్లా అధ్యక్షుడు బాబర్ జాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రైస్ మస్తాన్, జిల్లా కోశాధికారి చిన్న మస్తాన్, జిల్లా ఉపాధ్యక్షుడు కాజా రహమతుల్లా, యూత్ అధ్యక్షుడు షేక్ సుభాన్ భాషా, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాజా మస్తాన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మస్తాన్, యూత్ ప్రధాన కార్యదర్శి షాజాద్, జిల్లా కమిటీ సభ్యులు, మండల నాయకులు, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో నూర్ భాషా సోదరులు పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ ఖాదర్ భాషా మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 27 లక్షల మంది నూర్ భాషా (దూదేకుల) ప్రజలు ఉన్నారని, ప్రభుత్వ గణాంకాల కంటే వాస్తవ సంఖ్య మరింత ఎక్కువగా ఉండొచ్చని అన్నారు. దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు తమను కేవలం ఓటు బ్యాంకుగానే ఉపయోగించుకున్నాయని, ఇప్పటివరకు తగిన గుర్తింపు, గౌరవం, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే ఎన్నికల్లో నూర్ భాషా సమాజానికి స్పష్టమైన హామీలు ఇచ్చి, వాటిని అమలు చేసే పార్టీకే తమ మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా మండల స్థాయిలో ఏ రాజకీయ పార్టీ నాయకులు తమ సమాజాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. రానున్న కార్పొరేషన్, మున్సిపల్, స్థానిక సంస్థలు, సర్పంచ్ ఎన్నికల్లో నూర్ భాషా సంఘం నాయకులను సంప్రదించి, వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఓట్లు కోరే అభ్యర్థులకే ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు.ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పాత కమిటీలను రద్దు చేసి అన్ని మండలాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నెల్లూరు జిల్లాలో సుమారు 70 వేల మంది నూర్ భాషా కులస్తులు, ఒక్క ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో సుమారు 8 వేల మంది ఉన్నారని రాజకీయ నాయకులకు గుర్తు చేశారు.గత ఎన్నికల ముందు నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా నూర్ భాషా కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా ఆ హామీ అమలులో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని విమర్శించారు. అనంతరం నూతన మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ, తమ కులానికి ఏ రాజకీయ పార్టీ కూడా తగిన న్యాయం చేయలేదని, కనీసం తమ అభిప్రాయాలు తెలుసుకునేందుకు కూడా నాయకులు ముందుకు రావడం లేదని అన్నారు. మర్రిపాడు మండలంలో సుమారు 1,500 మంది నూర్ భాషా ముస్లిం ఓటర్లు ఉన్నారని, రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో తమ సమాజాన్ని గౌరవించి, తమ నాయకులతో సంప్రదించి, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చే అభ్యర్థులకే తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో నూర్ భాషా సమాజ అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం, ప్రభుత్వ హామీల అమలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించి పలు కీలక తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ ఖాదర్ భాషా, జిల్లా అధ్యక్షుడు బాబర్ జాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రైస్ మస్తాన్, కోశాధికారి

చిన్న మస్తాన్, జిల్లా ఉపాధ్యక్షుడు కాజా రహమతుల్లా, యూత్ అధ్యక్షుడు షేక్ సుభాన్ భాషా, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాజా మస్తాన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మస్తాన్, యూత్ ప్రధాన కార్యదర్శి షాజాద్, మండల నాయకులు, గ్రామాల నూర్ భాషా సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పూసలకొట్టాల్లో ఇంటింటికి టీడీపీ కార్యక్రమం



**ఖాజీపేట నంది పత్రిక ప్రతినిధి జూలై 03** మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు ఖాజీపేట మండలం పుల్లూరు పంచాయతీ పరిధిలోని పూసలకొట్టాల్లో సోమవారం "ఇంటింటికి టీడీపీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట మండల టీడీపీ అధ్యక్షుడు టి. లక్ష్మిరెడ్డి,మైదుకూరు నియోజకవర్గం ఐటీడీపీ అధ్యక్షుడు తుట్టే రాము యాదవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దాసరి సంక్షేమ డైరెక్టర్ గోవిందు సుబ్బయ్య, సుబ్బయ్య యాదవ్‌తో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగష్టు 10న దేశవ్యాప్త నిరసన



**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 03 . (నంది పత్రిక ):**బ్రిటీష్ పాలకులను భారతదేశాన్ని వదిలి పొమ్మని కోరిన రోజు ఆగస్టు 9. ఆగస్టు 9 ఆదివారం కావున 10న నిరసన కార్యక్రమాలను నేడు దేశంలో కార్మికులు, రైతాంగం, సామాన్య ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో । నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాలు నిర్ణయించాయి. రాష్ట్రంలో కోర్కెల పరిష్కారానికై నిరసన కార్యక్రమాల్లో కార్మికులు, రైతులు, ప్రజలు పాల్గొనాలని సీఐటీయూ, రైతు సంఘం, వ్య.కా.సం ఆధ్వర్యంలో సమావేశం సీఐటీయూ కార్యాలయం లో జరిగింది. ఈ సమావేశం లో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. నాగరాజు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శులు రామచంద్రుడు,సోమన్న,వ్య.కా.సం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్. సీఐటీయూ జిల్లా కార్యదర్శులు డి. లక్ష్మణ్, పి. వెంకటలింగం, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, ధనుంజయుడు పాల్గొన్నారు.ఈ సమావేశం నకు సీఐటీయూ పట్టణ కార్యదర్శి పి. వెంకటలింగం అధ్యక్షత వహించగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. నాగరాజు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శులు రామచంద్రుడు,సోమన్న,వ్య.కా.సం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్ లు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం అందని ద్రాక్షలా మారింది.తాము సృష్టిస్తున్న సంపదలో కార్మికులకు తగిన వాటా దక్కాలి. భార్యా, భర్త, ఇద్దరు పిల్లలు కలిగిన కార్మిక కుటుంబానికి నెలకు కనీసం రూ.26 వేలు కనీస వేతనం ఇవ్వాలి. కార్మిక హక్కులను హరించివేస్తున్న లేబర్కోడ్లను రద్దు చేయాలి. పర్మినెంట్ పనుల్లో ఉన్న ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు, ఉద్యోగులందర్నీ పర్మినెంట్ చేయాలి.శ్రామికులందరి జీవనాలపై ప్రతికూల విధానాలపై ఐక్యంగా మనం గళమెత్తాలి. బీజేపీ మోడీ పాలనలో నిరుద్యోగం, మునుపెన్నడు లేనంతగా నిత్యావసర సరుకుల ధరల పెంపు, గ్యాస్ ధరల పెంపు, పెట్రోలు, డీజిల్ ధరల పెంపు, ట్రేడ్ యూనియన్ హక్కులపై దాడి, విద్యుత్తో సహా ఆర్టీసీ, మున్సిపల్ సేవలు ప్రైవేటీకరణ, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెట్టడం, ప్రజాస్వామ్య హక్కులపై దాడి జరుగుతున్నది. వీటికి తోడు ప్రజలను కులాలు, మతాలు వారీగా విడగొడుతున్నారు. వీటన్నింటినీ మనం ఎదురించి నిలబడాలి. ప్రజలను ఐక్యంగా నిలబెట్టాలని,కార్మికులు, రైతులు, ప్రజాస్వామ్య శక్తులు రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి. జీవనోపాధులను, లౌకికతత్వాన్ని రక్షించుకోవాలి. అందరం ఐక్యమవుదాం. అందుకు నాందిగా ఆగస్టు 10న నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

# ఇసుకపల్లిలో మంగళవారం నుండి తితిదే ధార్మిక కార్యక్రమాలు

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.**



**సిరివెళ్ల (నంది పత్రిక)** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో శిరివెళ్ళ మండలం మండల పరిధిలోని ఇసుకపల్లి గ్రామంలోని శ్రీ శివరామాలయం నందు మంగళవారం నుండి శనివారం వరకు ప్రతిరోజు సాయంత్రం 6-00 గం. నుండి మూడు రోజుధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన, శనివారం భజన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కన్నీరు విల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఎందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక భక్త సమాజంతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్త సమాజం సభ్యులు కొత్తపు నరసింహారెడ్డి, లింగాల వెంకట నారాయణ రెడ్డి, ఎన్. వెంకట సుబ్బారెడ్డి, యం.వెంకటశివుడు యాదవ్, ఎన్. శ్రీనివాసులు యాదవ్, ఎల్. వెంకటేశ్వర్లు యాదవ్, పి. రమణమూర్తి యాదవ్, కె. సుబ్రహ్మణ్యం, కె. సుబ్రహ్మణ్యం శెట్టి, యం. వెంకటేశ్వర్లు యాదవ్, కె. పుల్లమ్మ, కె. పార్వతి, ఎన్. రాములమ్మ, యం. రామలక్ష్మమ్మ, ఎన్. లక్ష్మీదేవి, పి. చిన్న లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పీజీఆర్ఎస్‌పై ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలి..!





## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

## ఎల్‌నినో ప్రభావం, ప్రత్యామ్నాయ చర్యలపై ప్రజల్లో అవగాహన పెంచాలి

**కడప, బ్యూరో చీఫ్ ఆగస్టు 3 నంది పత్రిక** ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత, పారదర్శకతతో పాటు ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని... “ఎల్‌నినో“ వాతావరణ మార్పులు, ప్రత్యామ్నాయ చర్యలపై.. రైతులు, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభాభవన్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జేసీ డా. నిధి మీనా తోకలిసి ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం అధికారులతో జిలా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్న తర్వాతే తగిన పరిష్కారం చూపాలని సూచించారు. అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. పిజిఆర్ఎస్ వ్యవస్థపై అధికారులు పారదర్శకంగా వ్యవహరిస్తూ.. ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలన్నారు. ప్రజల్లో పీజీఆర్ఎస్ ద్వారా పరిష్కరించిన ఫిర్యాదులపై ప్రజల అభిప్రాయం ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌లను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. అలాగే ప్రజలు తమ ఫిర్యాదుల స్థితిగతులను టోల్‌ఫ్రీ నంబర్ 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. తహసీల్దార్లు, శాఖాధిపతులు, పీజీఆర్ఎస్ సిబ్బంది ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.

**ఎల్ నినో ప్రభావంపై ప్రజల్లో అవగాహన పెంచాలి..** ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ చర్యలు, ఈ ఖరీఫ్ సీజన్‌లో ప్రత్యామ్నాయ సాగు విధానాలపై జిల్లా ప్రజలు, రైతుల్లో అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. వాతావరణ మార్పులు అనుగుణంగా పంటల సాగు, ప్రకృతి వ్యవసాయ విధానాలు, సేంద్రియ ఎరువుల వినియోగం, భూగర్భ జలాల సంరక్షణ, భూతాపాన్ని తగ్గించే చర్యలు, సాగు మరియు తాగునీటి పొదుపు వంటి అంశాలపై గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని రైతులు, ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇందుకోసం నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, జెడ్పీ సీఈవో సుబ్రహ్మణ్యం, ఎస్డీసీ వెంకటపతి, డిప్యూటీ కలెక్టర్లు జాన్ ఇర్విన్, రంగస్వామి, శివ రామిరెడ్డి, డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, సమగ్ర శిక్ష ఏపీసీ అనురాధ, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# నంద్యాల - చెన్నై మధ్య రైలు అనుసంధానం చేయండి.

## లోక్ సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**ఢిల్లీ. ఆగస్ట్ 03 . (నంది పత్రిక ):**నంద్యాల – చెన్నై మధ్య రైలు ప్రయాణం అనుసంధానం చేయాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి భారత పార్లమెంట్ ద్వారా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను కోరారు. నంద్యాల, మార్కాపురం ఆంధ్రప్రదేశ్ సమీప ప్రాంతాల మధ్య చెన్నైతో మెరుగైన రైలు అనుసంధానం కోరుతూ ప్రభుత్వానికి వినతులు అందాయా, అలా అయితే, దాని వివరాలు తెలుపాలని,చెన్నైని నంద్యాల, సమీప ప్రాంతాలతో కలిపే ప్రత్యక్ష రైలు సర్వీసును ప్రవేశపెట్టే సాధ్యాసాధ్యాలను భారత ప్రభుత్వం పరిశీలించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.నంద్యాల ప్రాంతానికి, చెన్నైకి మధ్య రైలు అనుసంధానాన్ని మెరుగుపరచడానికి తీసుకున్న లేదా ప్రతిపాదించిన చర్యల వివరాలు తెలుపాలనీ, నంద్యాల, కడప, తిరుపతి మీదుగా చెన్నై రైలు ప్రయాణం అనుసంధానం మా ప్రాంత అభివృద్ధికి దోహదపడుతోందని, కలియుగ ప్రతక్ష ధైవం శ్రీ వేంకటేశ్వరస్వామి భక్తులకు కూడా ఎంతో ఉపయోగం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తెచ్చారు.లోక్ సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ జవాబు.రైల్వేలు, సమాచార & ప్రసార, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖల మంత్రి నుండి ప్రస్తుతం, నంద్యాల– మార్కాపూర్ రోడ్ స్టేషన్లు రెండూ 18 రైలు సర్వీసుల ద్వారా విజయవాడకు అనుసంధానించబడి ఉన్నాయని, అక్కడి నుండి 158 రైలు సర్వీసుల ద్వారా చెన్నైకి అనుసంధానించబడి ఉందని, నంద్యాల–మార్కాపూర్ రోడ్–విజయవాడ సెక్టార్, విజయవాడ–చెన్నై సెక్టార్లకు సేవలు అందిస్తున్న రైళ్ల జాబితాలు ఈ క్రింది విధంగా ఉన్నాయన్నారు.

# తల్లిపాలు బిడ్డ ఎదుగుదలకు ఎంతో శ్రేష్టకరం : సూపర్వైజర్ అనురాధ



**జూపాడుబంగ్లా ఆగష్టు 3(నంది పత్రిక )** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జూపాడుబంగ్లా మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రం 2 లో జూపాడుబంగ్లా సెక్టార్ సూపర్వైజర్ అనురాధ, అంగన్వాడి టీచర్ లలితమ్మ తో కలిసి సోమవారం బాలింతలకు అంగన్వాడి కేంద్రం నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు పట్టించడం ఎంతో అవసరమన్నారు. పుట్టిన తొలి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆమె సూచించారు. తల్లి పాలలో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు ఉండటంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. అదేవిధంగా క్రమం తప్పకుండా చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని ఆమె చిన్నారుల తల్లులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయాలు,చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



# 13 మంది పేకాటరాయుళ్లపై కేసు నమోదు.



**రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 03 (నంది పత్రిక):** మండలంలోని పేరూరు గ్రామ సమీపంలోని పంట పొలాల్లో పేకాట ఆడుతున్న 13 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జయప్ప తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పేరూరు గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో దాడి చేశామన్నారు. ఇందులో భాగంగా ముగ్గురిని అదుపులోకి తీసుకోగా 10మంది పారిపోయారన్నారు. పట్టుబడిన వ్యక్తుల దగ్గర నుంచి రూ 30,200 నగదు5 మోటార్ సైకిల్, 2 సెల్ఫోన్లు, స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# పోతిరెడ్డిపాడు ద్వారా నీరు విడుదల చేయాలి.. దళితులకు స్మశాన స్థలం కేటాయించాలి: తహసీల్దార్‌కు వినతి



**రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 03 (నంది పత్రిక):** శ్రీశైలం రిజర్వాయర్ నీటిమట్టం 855 అడుగులకు చేరుకున్న నేపథ్యంలో తక్షణమే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడటంతో పాటు, చిన్న కంబాలూరు గ్రామంలో దళితులకు స్మశాన వాటిక కోసం స్థలం కేటాయించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కేవీపీఎస్ నాయకులు రుద్రవరం తహసీల్దార్‌కు వేర్వేరు వినతిపత్రాలు సమర్పించారు. ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి. రామచంద్రుడు మాట్లాడుతూ.. బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం ప్రభుత్వానికి ఉన్న హక్కును ఉపయోగించుకుని పోతిరెడ్డిపాడు నుండి నీటిని వదిలి వెలుగోడు, గోరుకల్లు, అవుకు రిజర్వాయర్లతో పాటు నంద్యాల జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువులను నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇదే క్రమంలో చిన్న కంబాలూరులో దళితులు (మాల, మాదిగ) ఏళ్ల తరబడి స్మశాన స్థలం లేక పడుతున్న ఇబ్బందులను నాయకులు వివరించగా.. గ్రామంలో అనువైన స్థలాన్ని సూచిస్తే పరిశీలించి కచ్చితంగా న్యాయం చేస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో రైతు సంఘం, కేవీపీఎస్ నాయకులు శంకరయ్య, గురెడ్డి, గంగయ్య, మద్దిలేటి, నరసింహుడు, రవి తదితర రైతులు, దళితులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి



**కర్నూలు . ఆగస్ట్ 03 . (నంది పత్రిక ):**భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మంత్రాలయం మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం. రాజు అధ్యక్షతన నేడు స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి, తదనంతరం ఎమ్మార్వో కే. రమాదేవి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా కార్యవర్గ సభ్యులు జి. భాస్కర్ యాదవ్ మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయకులు హాజరై , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో కురిసిన అరకొర వర్షాలకు కర్నూలు జిల్లాలో రైతులు లక్షలాది ఎకరా భూములు లో పత్తి, కంది, వేరుశనగ, ఉల్లి అలసంద జొన్న సజ్జ పంటలు విస్తారంగా రైతులు పంటలు వేయడం జరిగింది. విత్తనం వేసిన తర్వాత గత రెండు నెలల క్రితం నుండి తీవ్ర వర్షాభావ పరిస్థితులు (వర్షాలు లేకపోవడం) వల్ల వేసిన పంటలు మొలక దశలోనే వాడిపోయి ఎండిపోతున్నాయి. ఇప్పుడు వర్షాలు పడిన పంటలు పండే పరిస్థితి లేదు, రైతులు పంటలు వేయడానికే ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులు దగ్గర, బ్యాంకుల్లో రుణాలు తీసుకుని, విత్తనాలు, ఎరువులు, సాగు ఖర్చులకోసం విపరీతంగా పెట్టుబడులు పెట్టి నష్టపోయారు. చిల్లి గవ్వ కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదు.ఆగస్టు 1వ తేదీన సిపిఐ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో పర్యటించి పంటలు పరిశీలన చేయడం జరిగింది. తీవ్ర ఆవేదన, ఆందోళన చెందుతున్నారు. కర్నూలు జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడడం జరిగింది.తక్షణమే రైతులను ఆదుకోవాలని కర్నూలు జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని పంట వేసి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50,000 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, కోరుతూ సిపిఐ రైతు సంఘం ఆగస్టు 3 వ తేదీన ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో తహసీల్దారు కార్యాలయం ముందు ధర్నాను నిర్వహిస్తున్నాము. తక్షణమే ప్రభుత్వము స్పందించాలని రైతులను ఆదుకోవాలని కోరుతున్నాము.డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి గాబ్రియేలు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శిలు మణికంఠ ,కేశవ్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు కే. చిన్న ఉపాధ్యక్షులు ఎం. విజయ్, పట్టణ నాయకులు చిన్న రాజు, మురళి, బోయాజ్ , స్థానిక రైతులు వనికే. నాగరాజు, మండలాల బాధిత రైతులు పాల్గొన్నారు.

# ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు

## తల్లి పాలు బిడ్డ ఎదుగుదలకు ఎంతో శ్రేష్టకరం.

**శిరివెళ్ల :-(నంది పత్రిక)** మూడో తేదీ సోమవారం నాడు స్థానిక ఆసుపత్రి పరిధిలోని అంగన్వాడి కేంద్రం నందు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి ముఖేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆగస్టు ఒకటి నుండి ఏడు వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని శిశువుల ఆరోగ్య రక్షణ,శిశువుల ఎదుగుదలలో తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగం మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా కృషి చేస్తుందన్నారు తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి బలమైన పునాది అనే ఉద్దేశంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు తొలి పాలు అంటే ముర్రుపాలు అమృతంతో సమానమని బిడ్డ పుట్టిన గంటలోపే అందించే ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా వంటివని ఇవి బిడ్డలో రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయని ఆయన తెలిపారు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే పట్టించాలని నవజాత శిశువుకు మొదటి ఆరు నెలలు వరకు మంచినీరు కూడా అవసరం లేదని కేవలం తల్లిపాలు మాత్రమే అందించాలని తెలిపారు శిశు మరణాల రేటు తగ్గించడం, పిల్లల పోషకాహార లోపాన్ని నివారించడం తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.



బిడ్డకే కాకుండా తల్లికి కూడా క్యాన్సర్ వంటి ముప్పు తగ్గుతుందని కాబట్టే బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు తదనంతరము ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ తల్లిపాల వలన సరైన పోషకాహారం అందుతుందని పాలు సులభముగా జీర్ణం అవుతాయని అలర్జీ ప్రమాదం తగ్గుతుందని బ్రెయిన్ డెవలప్మెంట్ అవుతుందని తెలిపారుతల్లికి ప్రయోజనాలను గురించి మాట్లాడుతూ ప్రసవం నుండి త్వరగా రికవరీ అవుతుందని బరువు త్వరగా తగ్గవచ్చునని తల్లి బిడ్డల మధ్య బంధం దృఢమవుతుందని తల్లిపాలలో క్యాన్సర్ డయాబెటిస్ ప్రమాదము తగ్గుతుందని డబ్బాపాలతో పోలిస్తే ఆదా అవుతుందని తల్లిపాల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలియజేశారు తదనంతరం ర్యాలీ నిర్వహించి తల్లిపాల ప్రత్యేకత పై నినాదాలు చేయించారు ఈ కార్యక్రమంలో గర్భవతులు యువతులు బాలింతలు పిల్లలు ఆరోగ్య సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖాళీ ఎమ్ఎల్సి స్థానం వడ్డెరలకు కేటాయించాలి

**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 03 . (నంది పత్రిక ):**నంద్యాల కాళీ ఎమ్మెల్సీ స్థానం వడ్డెరలకు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం నాయకుడు చెల్లా వెంకటేష్ అన్నారు.10% రిజర్వేషన్ ఎస్టీ హోదా మైనింగ్ జీవో సవరణ కోరిన చల్లా వెంకటేష్ ఆంధ్ర ప్రదేశ్ సూర్యవంశ వడ్డెర విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ఖాళీ అవు తున్న రెండు ఎమ్మెల్సీ స్థానాలలో ఒక స్థానాన్ని వడ్డెర సామాజిక వర్గానికి కేటాయించాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రంలో దాదాపు 40 లక్షల జనాభా ఉన్న వడ్డెరలకు చట్టసభలో తగిన ప్రతినిత్యం లేదని అన్నారు.5 దశాబ్దాలుగా ఆర్థి కంగా రాజకీయమ గా వెనుకబడి ఉన్నామని అన్నారు సెప్టెంబర్2 నుండి ప్రారంభమయ్యే స్థానిక స్థలం ఎన్నికల్లో ఎంపీటీసీ జెడ్పీటీసీ సర్పంచు కార్పొరేటర్ పదవుల్లో వడ్డెరులకు 10 శాతం స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.మేమెంతో మాకు అంత అనే ప్రతిపాదికన ప్రతినిత్యం కలిగించాలని కోరారు రాజధాని అమరావతిలో తొలి స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జ్ఞాపకార్థం పది ఎకరాలు విశీర్ణంలో శృతి వనం ఏర్పాటు చేయాలని ,100 అడుగుల కాస్త విగ్రహాన్ని నెల కోల్చేందుకు రాబోయే అసెంబ్లీ సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టాలని ప్రభుత్వం విడుదల చేసిన కొత్త మైనింగ్ జీవో 126 లో కొన్ని రకాల మీనారాళ్లకే పరిమితి విధించాలని, 2010‘20122015 జీవోల ప్రకారం ఉన్నట్టుగా 31 రకాల మిత్రల్లో 15 శాతం లేదు33 శాతం భాగస్వామ్యం కలిగించేలా జీవోను వెంటనే సమర్పించాలని కోరారు.జయహో బీసీ సభలో ఇచ్చిన హామీలకు వడ్డేరులను ఎస్టీ జాబితాలో చేర్చే పక్రియ ను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.



# దీవెన పై దాడి చేసిన టీచర్ మౌనికపై కేసు నమోదు

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 3 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామానికి చెందిన దీవెన(7) అనే బాలికపై అదే గ్రామానికి చెందిన మౌనిక అనే టీచర్ పై సోమవారం బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ జగన్మోహన్ పేర్కొన్నారు. గ్రామంలో నరేంద్ర ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న దీవెనపై మౌనిక అనే టీచర్ పైశాచికంగా కొట్టడంతో వీపుపై బలంగా గాయాలయ్యాయి. పాఠశాలలో అంకెలను అక్షరాల రూపంలో రాయమని దీవెనకు మౌనిక చెప్పినట్లుగా తెలుస్తోంది. ఈ విధానంలో దీవెన తప్పులు రాయడంతో కోపోద్రికురాలైన టీచర్ మౌనిక విచక్షణారహితంగా పైశాచికత్వంగా దీవెనను చితకబాదింది. ఈ విషయాన్ని ఇంట్లో చెబితే చంపేస్తానని కూడా బెదిరించినట్లు తెలుస్తోంది. ఆదివారం స్నానం చేయడానికి వెళ్లి వచ్చిన దీవెన బట్టలు వేసుకునేందుకు ఇబ్బంది పడుతుండగా తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించారు. తర్వాత ఈ విషయం గురించి టీచర్ మౌనికను మందలించేందుకు వెళ్లిన దీవెన నాయనమ్మ నాగమ్మపై కూడా దాడి చేసినట్లుగా సమాచారం. జరిగిన సంఘటనపై దీవెన తల్లిదండ్రులు రాత్రి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై పత్రికల్లో కథనాలు రావడంతో, పోలీసులు సోమవారం టీచర్ మౌనికపై కేసు నమోదు చేశారు. బాలిక దీవెనను వైద్య పరీక్షల నిమిత్తమై నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తీసుకొని వెళ్లి వైద్య పరీక్షలు చేయించారు. దీవెనపై టీచర్ మౌనిక దాడి చేసిన విషయంపై విచారించి నివేదిక సమర్పించమని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి సంబంధిత విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారి మోహన్ రెడ్డి, ఈర్నాపాడు గ్రామంలోని ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ పుల్లయ్య తోపాటు టీచర్ మౌనికను కూడా విచారించారు. చిన్నపిల్లను అమానుషంగా కొట్టడాన్ని విద్యాశాఖ అధికారి తప్పుపట్టారు. ఆడపిల్ల అన్న కనికరం లేకుండా విచక్షణారహితంగా కొట్టడాన్ని తప్పు పట్టారు. ఈ సంఘటన జరిగిన నాడే మౌనికను పాఠశాల నుండి తొలగించడం జరిగిందని కరస్పాండెంట్ పుల్లయ్య, మండల విద్యాశాఖ అధికారి గారికి వివరించారు. జరిగిన సంఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారికి నివేదిక పంపడం జరిగిందని ఎంఈఓ మోహన్ రెడ్డి వివరించారు.



# ఆగస్టు 5న రాష్ట్రవ్యాప్త కళాశాలల బంద్‌ను విజయవంతం చేయాలి-ఏబీవీపీ

**బద్వేల్, ఆగస్టు 03 (నంది పత్రిక ):** రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఆగస్టు 5వ తేదీన తలపెట్టిన రాష్ట్రవ్యాప్త కళాశాలల బంద్‌ను విద్యార్థులు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ అభిలాష్ పిలుపునిచ్చారు. సోమవారం బద్వేలులోని ప్రభుత్వ కళాశాలలో బంద్‌కు సంబంధించిన గోడపత్రిక (పోస్టర్)ను ఆయన విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అభిలాష్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని విస్మరిస్తున్న తీరును తీవ్రంగా ఎండగట్టారు. బద్వేలు నియోజకవర్గం మొత్తంలో ఉన్నటువంటి అన్ని ప్రైవేట్, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ మరియు పీజీ కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు ఈ బంద్‌కు పూర్తిగా సహకరించి విజయవంతం చేయాలని కోరారు. తక్షణమే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రధాన డిమాండ్లను వెల్లడించారు.



**ప్రధాన డిమాండ్లు:-** 1)రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న రూ.6,800 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. 2)డిగ్రీతో సహా అన్ని కోర్సుల ప్రవేశాలను తక్షణమే పూర్తి చేయాలి. అన్ని విశ్వవిద్యాలయాలకు ఉమ్మడి అకడమిక్ క్యాలెండర్ను ప్రకటించాలి. 3)సాంఘిక సంక్షేమ వసతిగృహాలకు పక్కా భవనాలను నిర్మించి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి. 4)ప్రభుత్వ పరీక్షల (అక్రమ పద్ధతుల నిరోధక) సవరణ బిల్లు, 2026ను పటిష్టంగా అమలు చేయాలి. 5)రాష్ట్రంలోని ప్రైవేటు మెడికల్ కళాశాలల్లో 'ఏ' కేటగిరీ విద్యార్థుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసే విధానాన్ని అరికట్టాలి. 6)జీవో నంబర్ 77ను రద్దు చేసి,పీజీ చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించాలి. 7)ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచాలి. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలి. 8)కార్పొరేట్, ప్రైవేటు విద్యా వ్యాపారాన్ని అరికట్టి, పేద విద్యార్థులకు నాణ్యమైన, ఉన్నతమైన విద్య అందుబాటులో ఉంచాలి. 9)ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి. విద్యార్థుల భవిష్యత్తు కోసం తలపెట్టిన ఈ బంద్‌లో కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు అందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చంద్ర, హర్షవర్ధన్, రూప, కార్తీక్, హర్ష మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు పూర్తిస్థాయి శ్రద్ధ తీసుకోండి






**రీఓపెన్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**పీజీఆర్ఎస్‌లో 405 ప్రజా వినతులు స్వీకరణ**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, ఆగస్టు 03(నంది పత్రిక):-** ప్రజల నుంచి అందుతున్న వినతులను సకాలంలో, నాణ్యతతో పరిష్కరించి ప్రజా సంతృప్తి పెంపొందించేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం వివిధ శాఖల పనితీరుపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్ఓ డి. రాము నాయక్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి అందుతున్న ప్రతి దరఖాస్తును నిర్దేశిత గడువులోగా నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వానికి తావు లేకుండా ప్రతి అర్జీపై బాధ్యతతో స్పందించాలని అధికారులను ఆదేశించారు. రీఓపెన్ దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇప్పటివరకు మొత్తం 5,397 దరఖాస్తులు రీఓపెన్ కాగా, వాటిలో 5,376 పరిష్కరించబడినట్లు తెలిపారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న 21 దరఖాస్తులను ఒక్కొక్కటిగా పరిశీలిస్తూ, ఆలస్యం కారణాలను సంబంధిత అధికారుల నుంచి తెలుసుకున్నారు. ఈ దరఖాస్తులు ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉండకుండా వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. అటవీ శాఖకు సంబంధించిన ఒక దరఖాస్తు నిర్దేశిత సేవా గడువు (ఎస్ఎల్ఏ) దాటిన అంశంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డీఆర్వోను ఆదేశించారు. అలాగే అధికారుల లాగిన్‌లో ఇంకా పరిశీలించని 348 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే పరిశీలించి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధుల ద్వారా అందుతున్న వినతులపైనా ప్రత్యేక దృష్టి సారించి, సత్వర పరిష్కారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ కు సంబంధించిన వివరాలను వెంటనే నవీకరించాలని అధికారులను ఆదేశించారు.

**రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా 211 దరఖాస్తుల స్వీకరణ**

భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ క్లినిక్‌లు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయిలోనే భూ సమస్యలను పరిశీలించి వేగవంతంగా పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతోందన్నారు. రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా మొత్తం 211 దరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించారు. వాటిలో రెవెన్యూ, స్వర్ణ గ్రామ/వార్డులకు సంబంధించినవి 3, అడంగల్ సవరణలకు సంబంధించినవి 30, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి 26, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించినవి 39, రెవెన్యూ కోర్టు విచారణలు, ఆర్ఓఆర్ అంశాలకు సంబంధించినవి 55, సర్వే, రీ-సర్వేలకు సంబంధించినవి 53, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి 5 దరఖాస్తులు ఉన్నట్లు కలెక్టర్ వివరించారు.



**పీజీఆర్ఎస్‌లో స్వీకరించిన వినతులు**

ఖిగడివేముల మండలం, బిలకలగూడూరు గ్రామానికి చెందిన శ్రీమతి పి. ప్రమీలమ్మ వేల్పనూరు గ్రామ పరిధిలోని సర్వే నెం.315/ఏ2లో తనకు ఉన్న 3.50 సెంట్ల భూమిలో, పట్టాదారు పాస్‌పుస్తకంలో 3.32 సెంట్లు మాత్రమే నమోదయ్యాయని, మిగిలిన విస్తీర్ణాన్ని కూడా నమోదు చేయాలని కోరుతూ వినతి సమర్పించారు. జూపాడుబంగ్లా మండలం, బన్నూరు గ్రామానికి చెందిన ఎ. సద్గుణం చిన్ననాగన్న తన సర్వే నెం.90/3లోని 1.20 సెంట్ల భూమి చుక్కల భూమిగా నమోదై నిషేధిత జాబితాలో ఉండడంతో, ఆ భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు. మహానంది మండలం, గాజులపల్లె గ్రామానికి చెందిన కె. సాయి కృష్ణ మహాదేవపురం గ్రామ పొలిమేరలోని సర్వే నెం.510/1ఎల్, ఎల్‌పీఎం నెం.612 పరిధిలో 2.71 ఎకరాల భూమి ప్రభుత్వ భూమిగా నమోదైందని, దానిపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి సమర్పించారు.

# హరిత ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం మై వాయిస్ ప్రోగ్రాం విజయవంతం




**కాశినాయన, ఆగస్టు 03 (నంది పత్రిక)** విద్యా ప్రదాత, ప్రముఖ సంఘ సేవకులు అమెరికాలో నివాసం ఉంటున్న డాక్టర్ ఫణి రాజ కుమార్ స్థాపించిన హరిత ఫౌండేషన్ ప్రభుత్వ విద్యారంగానికి మరియు సమాజ శ్రేయస్సుకు చేస్తున్న సేవలు ఎంతో విలువైనవని కాశినాయన మండలం విద్యాశాఖ అధికారి డా.ప్రశాంతి ,కాశి నాయన మండల వీజూా లు మహమ్మద్ షఫీ, నిర్మల పేర్కొన్నారు. సోమవారం కాశినాయన మండలంలోని నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మై వైఫ్ ప్రోగ్రాం డైరెక్టర్ విజయలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోలిరెడ్డి,కడప జిల్లా కోఆర్డినేటర్ పరిమళ జ్యోతి ఆధ్వర్యంలో మై వాయిస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కాశి నాయన మండలంలోని ప్రభుత్వ హై స్కూల్స్ నందు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వకృత్వపు పోటీలు నిర్వహించి ప్రథమ స్థానం రషీద 5000/-,జడ్పీహెచ్ఎస్ రెడ్డి కొట్టాల, రెండవ స్థానం వహీదా 3000/-, జడ్పీహెచ్ఎస్ రెడ్డి కొట్టాల మూడవ స్థానం షర్మిల 2000/- జడ్పీహెచ్ఎస్ గొంటు వారి పల్లె, హర్షిత్ జడ్పీహెచ్ఎస్ నరసాపురం నగదు బహుమతులనుగారి చేతుల అందజేయడంతో పాటు పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులందరికీ మేమెంటోలు ,మోటివేషనల్ పుస్తకాలు, సర్టిఫికెట్స్ ,హరిత ఫౌండేషన్ నోట్ బుక్స్ అందించారు. మండల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా హరిత ఫౌండేషన్ తరపున కేజీబీవీ వరికుంట్లలోని పాలెం మెర్సి రాణి ని సత్కరించి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల యందు చదువుతున్న పేద బడుగు బలహీన మధ్యతరగతి వర్గాల విద్యార్థులను ప్రోత్సహించడంలోనూ వారి ప్రతిభను వెలికి తీసి వారి విద్యాభివృద్ధికి సహకరించడంలోనూ హరితా ఫౌండేషన్ ప్రతినిధులు చేస్తున్న సేవలు కొన్ని యాడదగినవన్నారు .హరిత ఫౌండేషన్ కేవలం విద్యాభివృద్ధి పరంగానే కాకుండా పర్యావరణాన్ని పెంపొందించే క్రమంలో మొక్కలు నాటడం, ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం కోసం కృషి చేయడం, విద్యార్థులలో శాస్త్రీయ విజ్ఞానం నైతిక విలువలు క్రమశిక్షణ పెంపొందించడం తదితర బృహత్తర సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయం అన్నారు .సమాజం కోసం విద్యార్థులు, ప్రజలలో సామాజిక చైతన్యం పెంపొందించడం కోసం వీరు చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో కాశి నాయన మండలంలోని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్‌బీఐ స్టేట్ గవర్నమెంట్ శాలరీ ప్యాకేజ్ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలి




**ఫ్లెక్సీ డిపాజిట్ ద్వారా జీతంలో పొదుపుకు మెరుగైన అవకాశం**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, ఆగస్టు 03(నంది పత్రిక):-** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో అధిక శాతం మంది తమ జీతభత్యాల ఖాతాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)లో నిర్వహిస్తున్నందున, బ్యాంకు అందిస్తున్న స్టేట్ గవర్నమెంట్ శాలరీ ప్యాకేజ్ (ఎస్ జి ఎస్ పి ) ద్వారా లభించే ప్రత్యేక సౌకర్యాలు, బీమా రక్షణ, రుణ రాయితీలు, పొదుపు అవకాశాలను ప్రతి ఉద్యోగి సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం ప్రభుత్వ ఉద్యోగులకు ఎస్‌బీఐ అందిస్తున్న ప్రత్యేక సేవలు, శాలరీ ప్యాకేజ్, ఆరోగ్య బీమా, ఫ్లెక్సీ డిపాజిట్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో డి. రాము నాయక్, నూనెపల్లె ఎస్‌బీఐ శాఖ మేనేజర్ రవితేజ, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు తమ జీత ఖాతాలను సాధారణ సేవింగ్స్ ఖాతాలుగానే కొనసాగించడం వల్ల బ్యాంకు అందిస్తున్న పలు ప్రత్యేక ప్రయోజనాలను కోల్పోతున్నారని తెలిపారు. అందువల్ల ప్రతి ఉద్యోగి తమ ఖాతాను స్టేట్ గవర్నమెంట్ శాలరీ ప్యాకేజ్ (ఎస్ జి ఎస్ పి ) కింద నమోదు చేసుకోవాలని సూచించారు. ఉద్యోగుల నెలసరి నికర వేతనం ఆధారంగా సిల్వర్, గోల్డ్, డైమండ్, ప్లాటినం, రోడియం కేటగిరీలుగా శాలరీ ప్యాకేజ్ ఖాతాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకు నికర జీతం పొందేవారికి సిల్వర్, రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు గోల్డ్, రూ.50 వేల నుంచి రూ.1 లక్ష వరకు డైమండ్, రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు ప్లాటినం, రూ.2 లక్షలకు పైబడిన వారికి రోడియం కేటగిరీ వర్తిస్తుందని వివరించారు. ఈ శాలరీ ప్యాకేజ్ ద్వారా కనీస సగటు నిల్వ (మినిమమ్ బ్యాలెన్స్) నిర్వహించాల్సిన అవసరం ఉండదని, అపరిమిత ఉచిత ఏటీఎం లావాదేవీలు, ఆన్‌లైన్ నెఫ్ట్ , ఆర్ టీ జి ఎస్ సేవలపై ఎలాంటి ఛార్జీలు ఉండవని తెలిపారు. అదనంగా, ఎస్‌బీఐ డెబిట్ కార్డు వినియోగదారులకు వ్యక్తిగత ప్రమాద బీమా, విమాన ప్రమాద బీమా కలిపి రూ.1.60 కోట్ల వరకు ఆర్థిక రక్షణ లభిస్తుందని తెలిపారు. శాలరీ ప్యాకేజ్‌లో చేరదలచిన ఉద్యోగులు తమ పే స్లిప్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఉద్యోగి గుర్తింపు కార్డుతో సమీప ఎస్‌బీఐ శాఖను సంప్రదించి ఖాతాను అప్‌గ్రేడ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎస్‌బీఐ అత్యల్ప ప్రీమియంతో సూపర్ హెల్త్ టాప్-అప్ బీమా సౌకర్యాన్ని అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. శాలరీ ప్యాకేజ్ ఖాతాదారులు కుటుంబ సభ్యులతో కలిసి తక్కువ ప్రీమియంతో అధిక ఆరోగ్య బీమా రక్షణ పొందే అవకాశం ఉందన్నారు. సఫైర్ హెల్త్ పాలసీతో పాటు టాప్-అప్ సదుపాయాన్ని వినియోగించుకోవడం ద్వారా సుమారు రూ.20 లక్షల వరకు ఆరోగ్య బీమా రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు. అలాగే ఉద్యోగులు తమ జీతంలో కొంత మొత్తాన్ని క్రమబద్ధంగా పొదుపు చేసుకునేందుకు ఫ్లెక్సీ డిపాజిట్ సౌకర్యం ఎంతో ఉపయోగకరమని కలెక్టర్ తెలిపారు. సాధారణ సేవింగ్స్ ఖాతాలో లభించే వడ్డీతో పోలిస్తే ఫ్లెక్సీ డిపాజిట్ ద్వారా సుమారు 6.5 శాతం వరకు వడ్డీ పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. ఖాతాలో నిర్ణీత పరిమితికి మించిన మొత్తం ఆటోమేటిక్‌గా ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా మారి, అవసరమైన సమయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా తిరిగి వినియోగించుకునే వీలుంటుందని తెలిపారు. ఈ విధానం ఉద్యోగుల్లో పొదుపు అలవాటును పెంపొందించడంలో సమర్థవంతంగా ఉపయోగపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.



# కాపు సామాజిక యువనేత ఉల్లి పెద్ద గుర్రప్ప కు వైసీపీ సోషల్ మీడియా బాధ్యతలు

**పార్టీకి ప్రధాన ఆయుధంగా సోషల్ మీడియ : కాపు యువనేత ఉల్లి పెద్ద గుర్రప్ప.**




**శిరివెళ్ల :(నంది పత్రిక)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సోషల్ మీడియా రంగంలో విశేష అనుభవం ఉన్నటువంటి నవతరం యువనేత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న డిజిటల్ రంగంలో ఏమాత్రం వెనుకడుగు వేయని ఉల్లిపెద్ద గుర్రప్పకు పార్టీ అధిష్టానం సోషల్ మీడియా బాధ్యతను అప్పగించింది. ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి సహకారంతో శిరివెళ్ల టౌన్ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శిగా పార్టీ అధిష్టానం నియమించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉల్లి పెద్ద గుర్రప్ప మాట్లాడుతూ జగనన్న ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి గారి సూచనల మేరకు పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియా వేదిక ద్వారా విశ్వవ్యాపితం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఉల్లి పెద్ద గుర్రప్ప తెలియజేశారు. సుమారు పది సంవత్సరాలుగా జర్నలిస్టుగా సోషల్ మీడియా అనుభవం ఉన్న కాపు యువనేత గుర్రప్ప నేడు వైసీపీ సోషల్ మీడియ బాధ్యతలు చేపట్టడంతో ఆయన అభిమానులు శ్రేయోభిలాషులు పార్టీ వర్గాలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యక్షంగా కొందరు పరోక్షంగా ఫోన్ ద్వారా మరికొందరు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. శిరివెళ్ల మండల కేంద్రానికి చెందిన ఉల్లి పెద్ద గుర్రప్ప సోషల్ మీడియా వింగ్ సెక్రటరీగా పార్టీ అధిష్టానం నియమించడం పట్ల స్థానికుల్లో మరియు పార్టీ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తం కావడం గమనార్హం. సోషల్ మీడియా అనుభవం ఉన్న వ్యక్తికి సరైన పోస్టింగ్ ఇచ్చి పార్టీ అధిష్టానం సముచిత న్యాయం చేసిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# దివ్యాంగుల అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలుచేయాలి.





**బేతంచెర్ల ఆగస్టు 3 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం దివ్యంగుల ఎస్సి ఎస్టి , లాగా అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలి అని స్ఫూర్తి దివ్యంగుల స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు పీట్ల మద్దిలేటి, కార్యదర్శి బి. రాముడు కూటమి ప్రభుత్వం ను డిమాండ్ చేస్తున్నామని సోమవారం అన్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ, చిత్తూరులో దివ్యంగుడి మీద దాడులు ఇంత జరుగుతున్నా ప్రభుత్వం, అధికారులు కనీసం విచారణ జరపడం లేదు, కేంద్ర ప్రభుత్వము ఆర్పి బ్ల్యూడి యాక్ట్ 2016 చట్టాన్ని అమలు చేయాలనీ కేంద్రం ఆదేశాలు జరిచేసి దాదాపు 10 సంవత్సరాలు అయినది. రాష్ట్ర ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయింది. కనీసము దివ్యంగుల చట్టం 2016 సెక్షన్ 92ఉంది. దాని గురించి హోమ్ శాఖ లో గాని,ఎస్పి కార్యాలయంలో గాని, మండలం పోలీస్ కార్యాలయంలో గాని, నోటీసు బోర్డు నందు ఒక్క ఫ్లెక్సీలు కూడా బోర్డు లేవు, సమాచారం ఇది చాల దారుణం.అసలు పోలీస్ అధికారులకు కూడా ఈ చట్టం వుంది అని కూడా వారికి తెలియదు. అవగాహనా గాని లేదు. కాబ్బటి మన ప్రభుత్వాలు, మన చట్టం అమలు కావాలంటే, ఒకే ఒక దయ హృదయం,మానవత్వం చుపించే వ్యక్తి మంద కృష్ణ మాదిగ వస్తేనే, మన హక్కులు సాధించు కుంటామని, ఆయన వచ్చి దీక్ష చేస్తేనే, మనకు న్యాయం జరుగుతుంది.కాబట్టి ఇప్పటి కైనా కూటమి ప్రభుత్వం అన్ని పోలీస్ కార్యాలయల్లోను దివ్యంగుల చట్టం 2016 పూర్తిగా అమలుచేయాలనీ ప్రభుత్వంను డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో రామాంజ నేయులు,సురేష్ శ్రీను,రామ్మోహన్,మద్దమ్మ, శశిధర్,శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## కేసీ కెనాల్‌కు వెంటనే నీరు విడుదల చేయాలి సీపీఐ

**నందికొట్కూరు ఆగస్టు 3( నంది పత్రిక)** హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా కేసి కేనాల్ కు నీరు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ జిల్లా నాయకులు రఘురాం మూర్తి కోరారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు రైతులతో కలిసి కేసీ కెనాల్‌కు వెంటనే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ శ్రీమతి సోమేశ్వరీ దేవి కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా నాయకులు రఘురామమూర్తి, ఏపీ రైతు సంఘం నాయకులు దేవనూరు రమణ, పటాన్ మౌలాలి మాట్లాడుతూ, ఎగువ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల వలన జూరాల ప్రాజెక్టు నుండి నీరు విడుదల చేయడం వలన శ్రీశైల జలాశయం నీటి మట్టం 855 అడుగులుగా ఉన్నధన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వంతో ఆలోచించి హంద్రీనివా ద్వారా నీరు విడుదల చేసి కేసి కేనాల్ ఆయకట్టు రైతంగాన్నీ ఆదుకోవాలన్నారు. ఎల్ నీ నో ప్రభావం వల్ల ఖరీఫ్ పంటలకు వర్షాలు సరిగ్గా కురవకపోవడం వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని ఆరుతడి పంటలు వేసినప్పటికీ వర్షాలు సరిగ్గా కురవకపోవడం వలన వేసిన పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో రైతాంగని ఆదుకోవడానికి ఈ ఖరీఫ్ నందు హంద్రీనీవా సుజల స్రవంతి నుండి కేసీ కెనాల్ ఆయకట్టు భూములకు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి సీపీఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో సంజీవ రాయుడు, జగదీష్ , మల్లికార్జున, నాయుడు, వెంకటేశ్వర్లు,రాముడు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసుల ప్రత్యేక దృష్టి...


### పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్‌లో 149

### జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్



**నంద్యాల క్రైం, ఆగస్టు03(నంది పత్రిక):–** ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించి పోలీసు సేవలను మరింతగా ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్)" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 149 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారుతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను ఓపికగా విని, ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేపట్టి చట్టపరిధిలో న్యాయబద్ధంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని సూచించారు. నిర్ణీత గడువులోపు ఫిర్యాదుల పరిష్కారాన్ని పూర్తి చేయడంతో పాటు, ఒకసారి పరిష్కరించిన సమస్యలు తిరిగి పునరావృతం కాకుండా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని, ప్రతి కేసును నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే పరిష్కరించిన ఫిర్యాదులకు సంబంధించిన పూర్తి వివరాలను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి సకాలంలో పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలకు వేగవంతమైన, పారదర్శకమైన పరిష్కారం అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, పిలుపునిచ్చారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారంలో బాధ్యతగా వ్యవహరించాలి...!





### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప, బ్యూరో చీఫ్ ఆగస్టు 3: నంది పత్రిక** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) ద్వారా అందుతున్న రెవెన్యూ సంబంధిత సమస్యలను క్షేత్రస్థాయిలో తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి.. పెండింగ్‌లో ఉన్న రీసర్వే పనులు, పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, భూసేకరణ, జాతీయ రహదారి పనుల పురోగతిపై రెవెన్యూ అధికారులతో.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జాయింట్ కలెక్టర్ డా. నిధీ మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, డీఆర్వో మల్లికార్జునుడు, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రీసర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న భూములకు సంబంధించిన ఫిర్యాదులను ఆలస్యం లేకుండా పరిష్కరించాలని, రీసర్వేలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివాదరహిత భూ రికార్డుల రూపకల్పనే రీసర్వే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.భూ సమస్యలపై పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా వచ్చిన అర్జీల స్థితిగతులను దరఖాస్తుదారులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులకు సూచించారు. అలాగే జిల్లాలో పెండింగ్‌లో ఉన్న జాతీయ రహదారి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియలను వేగవంతం చేయాలని ఆర్డీవోలు, తహసీల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం జాయింట్ కలెక్టర్ డా. నిధీ మీనా క్షేత్రస్థాయిలో అన్ని మండలాల్లోని పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ల్యాండ్ సర్వే శాఖ ఈడీ వేణుగోపాల్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.




# నగరపాలక సంస్థకు 39 వినతులు.

### కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి .



నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 39 వినతులు వచ్చాయని కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా 16 మంది, కార్యాలయంకు నేరుగా వచ్చి 23 మంది వినతులు సమర్పించి తమ సమస్యలు తెలిపారు. కాగా కొర్లగుంట దండు మారియమ్మ గుడి వద్ద మురుగునీటి కాలువ బ్లాక్ అయినది సరి చేయాలని, ఎస్. వి నగర్ లో నూతనంగా కాలువలు నిర్మించాలని, ఇందిరా నగర్ లో భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కరించాలని, ఆటో నగర్ లో కాలువలు శుభ్రం చేయించాలని, రామచంద్ర మిషన్ వద్ద హోటల్ వారు వ్యర్థాలు రోడ్లపై వేస్తున్నారు చర్యలు తీసుకోవాలని, తెలుగు నగర్లోని మసీదు వద్ద కాలువకు గోడ నిర్మించాలని, నారాయణ పురం వద్ద వీధి లైట్లు మరమ్మత్తు చేయాంచాలని, తెలుగు గంగ నీరు సక్రమంంగా సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, సెక్రటరీ శ్రీ విద్య, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, రవి, డి.ఈ.లు ఏసీపీ పార్వతి ప్రియ, మూర్తి, సర్వేయర్ గురువారెడ్డి, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, మేనేజర్ హాసీమ్, శానిటరీ సూపర్ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు పాల్గొన్నారు.



## ఓం శాంతి నగర్ లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవి....



**నంది ప్రతినిధి, ఆగస్టు 3, వైయస్సార్ కడప జిల్లా.** కడప నగరంలోని 13 డివిజన్ ఓం శాంతి నగర్ రోడ్ నెంబర్ 17 లో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు న్యాయకత్వంలో గత రెండేళ్లుగా కుటుంబ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన విజయాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. అలాగే ప్రభుత్వ పాలన విజయాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక ప్రజలతో ముచ్చటిస్తూ, వారి సమస్యలు, అభిప్రాయా లను తెలుసుకొని, ప్రజా సంక్షేమం మరియు కడప అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఓటీపీలు చెప్పి మోసపోవద్దు: శక్తి టీం

**మహానంది, ఆగస్టు 03 (నంది పత్రిక):–** బ్యాంకు నుంచి ఫోన్ చేసాం ఓటీపీలు చెప్పమని సైబర్ నేరగాళ్లు అడుగుతారని చెప్పి మోసపోవద్దని నంద్యాల శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ డివన్ ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలం బొల్లవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వన్ స్టాప్ సెంటర్, శక్తి యాప్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ..సైబర్ నేరాలపై అప్రమత్తతే రక్షణ అన్నారు.వన్ స్టాప్ సెంటర్ మహిళలకు భరోసాగా ఉంటుందన్నారు. అపరిచితుల వద్ద ఏ తినుబండరాలు తీసుకోవద్దన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, శక్తి యాప్ ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, మహిళా పోలీస్ లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఆధునిక విద్యలో ఆచరణాత్మక బోధనకు అత్యంత ప్రాధాన్యత ప్రిన్సిపాల్ లక్ష్మణ్ రావు



**మహానంది,ఆగస్టు 03 (నంది పత్రిక):–** ఆధునిక విద్యలో ఆచరణాత్మక బోధనకు అత్యంత ప్రాధాన్యత ఉందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్ రావు పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలం తిమ్మాపురం ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ విద్యార్థులు వృత్తి విద్యా కోర్సులో భాగంగా 'ప్రత్యక్ష అనుభవ బోధన' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులు సమీపంలోని వరి పొలాలను సందర్శించి, స్వయంగా బురద పొలాల్లోకి దిగి వరి నాట్లు వేశారు.ప్రిన్సిపాల్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. వృత్తి విద్య ద్వారా విద్యార్థులకు స్వయం సమృద్ధి, ఆచరణాత్మక నైపుణ్యాలు సిద్ధిస్తాయన్నారు. రైతుల శ్రమను, ఆహార ఉత్పత్తి వెనుక ఉన్న కష్టాన్ని విద్యార్థులు చిన్నతనం నుంచే అర్థం చేసుకోవడం వారి వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు. తరగతి గదులలో బోధించే సైద్ధాంతిక పాఠ్యాంశాలను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా, విద్యార్థులకు ఆచరణాత్మక జ్ఞానాన్ని అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.వృత్తి విద్యా రంగానికి చెందిన నైపుణ్య శిక్షకులు శ్రీకళ, సోనిల పర్యవేక్షణలో 50 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## పీకే వ్యూహం ఫలించింది.. బాంకీపూర్ ఉపఎన్నికలో బీజేపీ చిత్తు

పట్నా: బిహార్ రాజకీయాల్లో సంచలనం నమోదైంది. సుమారు మూడు దశాబ్దాలుగా భారతీయ జనతా పార్టీకి కంచుకోటగా ఉన్న బాంకీపూర్ అసెంబ్లీ స్థానం చేజారింది. సోమవారం వెలువడిన ఉపఎన్నిక ఫలితాల్లో జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ (పీకే) చారిత్రక విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి నీరజ్ కుమార్ సిన్హాపై ఆయన సుమారు 19,324 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ విజయంతో జన్ సురాజ్ పార్టీ తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టగా, ప్రత్యక్ష ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్‌కు ఇదే తొలి గెలుపు కావడం విశేషం.

## నందికొట్కూరు ఏబీఎం పాలెం లో టిడిపి ఇంటింటి ప్రచారం.



**నందికొట్కూరు ఆగష్టు 3( నంది పత్రిక )**మున్సిపాలిటీ పరిధిలో ఏబీఎం పాలెం నందు 82 బూత్ లో సోమవారం యూనిట్ ఇంచార్జ్ కళాకర్, టిడిపి సీనియర్ నాయకులు నిమ్మకాయాల మోహన్ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి రెండేళ్ల ప్రభుత్వ పాలన పై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ చంద్రబాబు పాలన తీరును వివరిస్తూ ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

### ఏబీఎం పాలెం 22వ వార్డులో టిడిపి ఇంటింటి ప్రచారం.



**నందికొట్కూరు న్యూస్ ఆగష్టు 3( నంది పత్రిక )** మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డ్ నందు 80 వ బూత్ లో వార్డ్ ఇంచార్జ్ రాజకుమార్(సన్నీ ) ఆధ్వర్యంలో టిడిపి రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలన నమ్మకం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమం పై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను ప్రజలకు అందిస్తూ, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో చంద్రబాబు పాలన ఆశీర్వదించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు.





# ఆలయ అభివృద్ధికి పాటు పడాలి: ఎమ్మెల్యే బుడ్డా

## మహానంది దేవస్థానం చైర్మన్ గా నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

**మహానంది ఆగస్టు 03 (నంది పత్రిక):-** మహానంది దేవస్థానం అభివృద్ధికి ధర్మకర్తల మండలి సభ్యులు పాటు పడాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సూచించారు.సోమవారం మహానంది దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో పరుగులు తీస్తున్నాయన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆలయాల కమిటీల నియామకం పారదర్శకంగా జరుగుతున్నాయన్నారు. హిందూ దేవాలయాలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలని వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి బాధ్యతగా,కలిసికట్టుగా పని చేద్దామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ధర్మకర్తల మండలి చైర్మన్ గా నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి,సభ్యులుగా తురగ నాగలక్ష్మమ్మ,ఎం. కాశీనాయక్,పొత్తూరు ధనూష,లాలం నాగార్జున, అన్నెపోగు విజయుడు,చింతా నాగేశ్వరరావు,కాటేపోగు రామేశ్వరమ్మ, ముక్కమల్ల ఆదిశేషుడు, కొల్లి దీప, గుద్దేటి రమాదేవి, అనురాధతో పాటు ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఆలయ ప్రధాన అర్చకులు మామిళ్లపల్లి అర్జున శర్మలతో ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు ఎన్ ఎండీ ఫయాజ్, శ్రీశైలం ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టిబోట్ల భరద్వాజ శర్మ, ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి మోమిన్ షబానా, టీడీపీ మండల అధ్యక్షుడు కంచర్ల శివశంకర్ చౌదరి, టీడీపీ మాజీ అధ్యక్షుడు ఉల్లి మధు, దేవస్థానం అధికారులు, సిబ్బంది,కూటమి నాయకులు పాల్గొన్నారు.




## జడ్పీ హైస్కూల్,జేఆర్ కాలేజీ సిద్దవటం నందు “పోలీస్ కళా-జాగృతి బృందం“ నాటక ప్రదర్శన

**కడప ఆగష్టు 03:** జిల్లా ఎస్పీ శ్రీ నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ వారి ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం జడ్పీ హైస్కూల్, ఐతీ. కాలేజ్ సిద్దవటం నందు “పోలీస్-కళా-జాగృతి బృందం“ ఇన్‌చార్జ్ జి.నరసరామ్ మరియు టీమ్ చే ‘ఓయువతా… మేలుకో“ పాటలు, నాటిక ప్రదర్శన ద్వారా మాధకద్రవ్యాలపై అవగాహన కల్పించారు.ఈసందర్భంగా సిద్దవటం ఏ.యస్.ఐ రామచంద్ర మాట్లాడుతూ నేటి సమాజంలో యువత “డ్రగ్స్“కు దూరంగా ఉండి వారి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మత్తుపదార్థాలు వాడిన, అమ్మిన, ఆశ్రయం కల్పించిన దానికి తగిన శిక్షలు గురించి తెలియజేశారు. మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972కి కాల్ చేసి తెలియజేయాలన్నారు.ప్రిన్సిపాల్, స్కూల్ హెడ్ మాస్టర్ సునీత మాట్లాడుతూ మత్తుపదార్థాల వాడకంవల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, సమాజంలోని రుగ్మతలు వాటివలన కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చి సమాజానికి ఉపయోగ పడాలని హితువు పలికారు.ఈగల్ టీమ్ గురుశేఖర్ విద్యార్థులచే “యువతా మేలుకో-మత్తు నుండి తేరుకో, డ్రగ్స్ వద్దు- జీవితం ముద్దు, మత్తుపదార్థాలకు దూరంగా ఉందాం- భవిష్యత్తును కాపాడుకుందాం“ అని నినాదాలు చేయించారు.

**“పోలీసు కళా-జాగృతి బృందం“ ప్రదర్శన విద్యార్థులను అలరించింది.** ఈకార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు మరియు కళాబృందం సభ్యులు పాల్గొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం, కడప.



## గత ప్రభుత్వ చీకటి చట్టాన్ని రద్దు చేసాం.. మంత్రి బీసి

### పొట్టిపాడులో రైతులకు పాస్ బుక్ లు పంపిణీ చేసిన మంత్రి

**కోవెలకుంట్ల ఆగష్టు 3నందిపత్రిక** రైతుల భూములను లాక్కునేందుకు గత వైసీపీ పాలనలో తెచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసి రైతులకు రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుబుక్కులను పంపిణీ చేస్తున్నట్లు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. సోమవారం కోవెలకుంట్ల మండలం పొట్టిపాడు గ్రామంలో అన్నదాతలకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు.అనంతరం పొట్టిపాడు గ్రామం బీసీ మరియు ఎస్సీ కాలనీల్లో దాదాపు రూ. 35 లక్షలు వెచ్చించి నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అంతకుముందు పొట్టిపాడు గ్రామానికి విచ్చేసిన మంత్రికి ఘన స్వాగతం పలికిన స్థానిక ప్రజలు నాయకులు.కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న స్థానిక రైతులు, ప్రజలు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పట్టాదారు పాసుపుస్తకాలు తప్పులు తడకగా మార్చి రైతన్నలకు కంటిమీద కునుకు లేకుండా చేశారని చంద్రబాబు నాయకత్వంలో “రాజముద్ర”తో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీతో రైతన్నల హక్కులను సంరక్షిస్తున్నామన్నారు. అన్నదాతలకు ఇచ్చిన మాటకు కట్టుబడి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసి రైతన్నల హక్కులను పరిరక్షించాంభూమే ప్రాణంగా బతికే రైతులకు భూసమస్యలు లేకుండా చేయడం మా కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు.గత ప్రభుత్వం రీ సర్వే పేరిట రైతుల భూముల్లో అనేక అక్రమాలకు పాల్పడింది.ఎక్కడ చూడని విధంగా మన పూర్వీకుల ఆస్తులపై జగన్మోహన్ రెడ్డి బొమ్మ వేసుకున్నాడు ఎవడబ్బ సొమ్మని నీ ఫోటోలు వేసుకుంటావని నాడు ప్రతిపక్షంగా నిలదీశాం.నాటి రీసర్వే తప్పులను సరిదిద్ది, నేడు పట్టాదారు పాస్ బుక్ లపై రాజముద్ర వేసి రైతుల హక్కులు కాపాడుతున్నాం అని అన్నారు తల్లిదండ్రుల నుంచి, కష్టార్జితంగా వచ్చిన భూమిపై అన్నదాతలు ఎంతో మమకారం పెంచుకుంటారు. అయితే వైసిపి ప్రభుత్వం రైతన్నల భావోద్వేగాలతో ఆడుకుంది.ప్రభుత్వం ఇస్తున్న పాస్ పుస్తకాల్లో ఏవైనా తప్పులు ఉంటే అధికారులు దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తారు కార్యక్రమంలో టిడిపి నాయకులు గువ్వల సుబ్బారెడ్డి బనగానపల్లె ఆర్డిఓ నరేంద్ర నాథ్ రెడ్డి కూటమి నాయకులు పాల్గొన్నారు



## దేవాలయ భూమి అక్రమ విక్రయంపై చర్యలు తీసుకోవాలని

### పోరుమామిళ్ల, బి.కోడూరు ఎస్ఐలకు వినతిపత్రం

**పోరుమామిళ్ల, ఆగస్ట్ 3 (నంది పత్రిక ):** వైఎస్సార్ కడప జిల్లా బి.కోడూరు మండలం మున్నెల్లి గ్రామంలోని శ్రీ మద్దిమాన్ గురప్పస్వామి దేవాలయ భూమిని అక్రమంగా వ్యక్తిగత పేరుకు మార్చుకుని విక్రయించారనే ఆరోపణలపై బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోరుమామిళ్ల, బి.కోడూరు పోలీస్ స్టేషన్ల ఎస్ఐలకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మున్నెల్లి గ్రామానికి చెందిన ఒకిలి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, సర్వే నెం. 39/దీలోని 2.23 ఎకరాల దేవాలయ భూమిని అక్రమంగా రికార్డుల్లో మార్చి, బ్యాంకుల్లో రుణాలు తీసుకుని అనంతరం రూ.22 లక్షలకు విక్రయించినట్లు ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి దేవాలయ భూమిని తిరిగి దేవస్థానానికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదుతో పాటు రిజిస్ట్రేషన్ పత్రాల ప్రతులు, ఈసీ, రెవెన్యూ రికార్డులు మరియు సంబంధిత పత్రాలను సమర్పించినట్లు పేర్కొన్నారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో ఒకిలి శ్రీనివాస్ రెడ్డి (మున్నెల్లి విహెచ్ పి ),యాదాల రమేష్ (విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి), ఉండేల శ్రీనివాస్ రెడ్డి (బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి), ఫణిరావు స్వామి (ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సెక్రటరీ, వీహెచ్‌పీ అధ్యక్షుడు), నాగేంద్రబాబు (బీజేపీ కార్యకర్త), టంగుటూరి శంకరయ్య (వీహెచ్‌పీ) పాల్గొన్నారు.



## సిద్ధవటంలో విద్యార్థులకు డ్రగ్స్‌పై పోలీసుల అవగాహన కార్యక్రమం

**కడప నంది పత్రిక ప్రతినిధి జూలై 03** వైఎస్సార్ కడప జిల్లా సిద్ధవటంలోని జడ్పీ హైస్కూల్, జూనియర్ కాలేజీలో సోమవారం జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పోలీస్ కళా-జాగృతి బృందం ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌చార్జ్ జి. నరసరామ్ బృందం పాటలు, నాటికల ద్వారా విద్యార్థులకు మత్తుపదార్థాల దుష్పరిణామాలను వివరించింది.ఈ సందర్భంగా ఏఎస్ఐ రామచంద్ర మాట్లాడుతూ యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం, విక్రయం, ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా శిక్షార్హమని తెలిపారు. మత్తుపదార్థాల సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రిన్సిపాల్, హెడ్‌మాస్టర్ సునీత మత్తుపదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక దుష్పరిణామాలను వివరించి, విద్యార్థులు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చేలా చదువులో ముందుండాలని సూచించారు. ఈగల్ టీమ్ సభ్యుడు గురుశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, పోలీస్ కళా-జాగృతి బృందం సభ్యులు పాల్గొన్నారు.




## బీజేపీ బేతంచెర్ల అర్బన్ మండల సమావేశం

**బేతంచెర్ల ఆగస్టు 3( నందిపత్రిక ).** బిజెపి అధ్యక్షులు మోహన్ రావు అధ్యక్షతన మండల పదాధికారుల సమావేశం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి,బేతంచర్ల అర్బన్ ఇన్చార్జి అయినటు వంటి కాశెట్టి చంద్ర శేఖర్ హాజరై, మాట్లాడుతూ కార్యక్రమంలో బిఎల్ ఎ -2 లకు శిక్షణ మరియు ఈ నెలలో చేయవలసిన పనులు, రాబోవు కాలంలో బిజెపి నాయకులు, కార్యకర్తలకు మెలుకువలు తెలియజేశారు అధ్యక్షులు మోహన్ రావు మాట్లాడుతూ,టౌన్ లోని వివిధ సమస్యలు తన దృష్టి కి తీసుకరావాలని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు నాగమోహన్, భారత్ అరుణ బాలరాజు మరియు మండల అధ్యక్షులు, టౌన్ ప్రధాన కార్య దర్శులు లక్ష్మినారాయణ, ఉపేంద్ర మరియు మోర్చాల నాయకులు బేతంచెర్ల బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## తండ్రి చేతిలో కొడుకు దారుణ హత్య



**బనగానపల్లె ఆగస్టు 3** మండలంలోని యనకండ్ల గ్రామంలో దారుణ విషాదకర ఘటన చోటుచేసుకుంది, కషాయి తండ్రి నిద్రిస్తున్న కన్న కొడుకును గొడ్డలితో నరికి చంపాడు. పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాలమేరకు తండ్రి అయిన బాలమద్దిలేటి గత కొంతకాలంగా ఓ రైతువద్ద గొర్రెలు కాస్తు నెలకు రూ. 15000 పొందుతున్నాడని అయితే కొడుకు అయిన మధు నీవు ఎక్కడ ఎవరి దగ్గర పనికి ఉండాల్సిన అవసరం లేదు ఇంటి దగ్గర ఉండు అనేవాడని దింతో తండ్రికొడుకుల మధ్య వాగ్వివాదం జరిగేదని ఈ పరిస్థితుల్లో ఆదివారం రాత్రి మద్యం సేవించిన తండ్రి కొడుకు పై కోపంతో హత్యకు పాల్పడ్డడని తెలిపారు.అయితే గ్రామస్తుల కథనం మేరకు కుటుంబంలో నెలకొన్న కలహాలు ఆర్థిక పరిస్థితుల కారణంగా కొడుకు పై కక్ష పెంచుకున్న తండ్రి బాల మద్దిలేటి (56) ఆదివారం రాత్రి మంచంపై నిద్రిస్తున్న కొడుకు మధు కృష్ణ (30) పై గొడ్డలితో దాడి చేసి అత్యంత దారుణంగా నరికి చంపాడు.కొడుకు పై గొడ్డలి తో దాడి చేస్తూ నరుకు తుండగా అడ్డుకోబోయిన తల్లి సుబ్బమ్మ (50) ను కూడా చంపేందుకు యత్నించడం తో ఆమె భర్త బాల మద్దిలేటి కళ్ళలో కారంపొడి కొట్టి ప్రాణాలతో తప్పించుకుంది. బాల మద్దిలేటి సుబ్బమ్మ లకు ఉన్న ఏకైక కుమారుడు మధు కృష్ణ కు గత 8 ఏళ్ల క్రితం వివాహం కాగా భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

**హత్య కేసు నమోదు సిఐ** ఎనకండ్ల గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన దుర్ఘటనలో హత్యగావింపబడిన మధు కృష్ణ భార్య అర్చన ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాల మద్దిలేటి పై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## గాంధీ విగ్రహం దగ్గర స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి :

### సిపిఎం నాయకులు పక్కిరి సాహెబ్.

**నందికొట్కూర్ ఆగష్టు 3( నంది పత్రిక )** మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ విగ్రహం వద్ద రోడ్డుపైన స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకులు పి, పక్కిరి సాహెబ్ డిమాండ్ చేశారు, సోమవారం విద్యార్థి నీ విద్యార్థులు రోడ్డు దాటుతున్న పరిస్థితిని సిపిఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పి , పక్కిరి సాహెబ్ మాట్లాడుతూ, కేజీ రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం తో పాఠశాలలకు వెళ్లి విద్యార్థినిలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని సుబ్బారావు పేట ,షికారి పేట, బైరెడ్డి నగర్, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నగర్, వడ్డేపేట, కుమ్మరిపేట, శాంతి టాక్స్ కాలనీలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు రోజు రోడ్డుదాటి స్కూలుకు కాలేజీకివెళ్లాల్సిన తరుణంలో వాహనాల రద్దీ విపరీతంగా ఉండడం వల్ల రోడ్డు దాటలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున స్పీడ్ బ్రేకర్ ఆవశ్యకతమైన గుర్తు చేశారు. తక్షణమే మున్సిపల్ అధికారులు మరియు ఆర్ ఎన్ బి అధికారులు స్పందించి తక్షణమే గాంధీ విగ్రహం దగ్గర స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి విద్యార్థినీ విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని వారు కోరారు, లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థి నీ విద్యార్థుల తల్లితండ్రులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీశైలం నీటిముంపు బాధితులను పట్టించుకోకపోతే.. ఎన్టీఆర్ అవమానించినట్లే : శ్రీశైలం నీటి ముంపు బాధితులు.

**నందికొట్కూరు ఆగష్టు 3( నంది పత్రిక )** పాలకుల బహిరంగంగా చేసిన బాసలు మరియు హామీల అమలు కోసం శ్రీశైలం నిర్వాసితుల చేస్తున్న దీక్షలు ప్రభుత్వానికి కనిపించడం లేదని, ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోకపోతే మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత స్వర్గీయ ఎన్టీఆర్ ను అవమానించినట్లేనని భాదితులు జయన్న ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీశైలం నీటి ముంపు బాధితులను ఆదుకోవాలని చేపడుతున్న దీక్షలు సోమవారం 131 రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ముంపు బాధితులు మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే చేసిన హామీలు మర్చిపోయి ఓట్ల కోసం ఇంటింటికి ప్రభుత్వము అంటు తిరుగుతున్నారని ఇదెంత వరకు న్యాయమో నాయకులే చెప్పాలని నిర్వాసితులు భోరున విలపించారు. మా కన్నీరు రాష్ట్ర వ్యాప్తంగా సాగు నీరుగా, తాగు నీరుగా, విద్యుత్ గా ఉపయోగించుకుంటు మమ్మల్ని మాత్రం బిక్షగాళ్ళ మాదిరిగా చూస్తున్నారని ఇది అమానవీయమని భాదితులు శోకించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు మాత్యాగాలకు ఎంతో విలువనిచ్చి జీవో . 98 ఉత్తర్వు ఇచ్చారని, ఆజీవోను నేటితరం నాయకులు అమలు చెయ్యకుండా అపహాస్యం చేస్తు ఆయనను అవమాన పరుస్తున్నారని ఇదేంత మాత్రము సహింపరాని చర్య అని భాధితులు ఆనాడు స్వర్గీయ ఎన్టీఆర్ ఇచ్చిన జీవో 98 ని తలచుకొని గుర్తు చేశారు. పాలకుల చర్యలు సొంత కుటుంబీకులే ఆయన ఆశయాల్ని తుంగలో తొక్కుతున్నారని భాదితులు భాదపడ్డారు. ఎన్టీఆర్ గారి జీవో 98 ఉత్తర్వు అమలు చేసి మాకు ఉపాధి కల్పించేదాక పోరాటాలు ఆపమని ఆలస్యం చేస్తే మరింత ఉధృతం చేస్తామని భాదితుడు జయన్న చెబుతూ ఆమహానుభావుడు ఇచ్చిన జీవోను అమలు చేయకుండా ఆయనను అవమాన పరిస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు.అవసరమైతే మా ప్రాణాలు ఫణంగా పెట్టైన ఆయన ఆశయాన్ని సాధించి భాదితులకు ఉద్యోగాలు వచ్చేదాక పోరాడుతామని హెచ్చరించారు. ఈ దీక్షలో నాగేంద్రుడు. నాగసుం కన్న లింగమయ్య .నాగరాజు కిరణ్ వెంకట రాజు నారాయణ, చిన్న సుబ్బయ్య, రామక్రిష్ణ స్వామన్న జయన్న, శీను, తదితరులు పాల్గొన్నారు.



## ప్యాపిలిలో వైభవంగా ‘ఇంటింటికీ కూటమి ప్రభుత్వం

**నందిపత్రిక -ప్యాపిలి** ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు, అభివృద్ధే లక్ష్యంగా ప్యాపిలి గ్రామంలో ‘ఇంటింటికీ కూటమి ప్రభుత్వం‘ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక 7వ వార్డు 31వ బూత్ పరిధిలో కూటమి నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు కూటమి నాయకులు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. పలువురు స్థానికులు తమకు ఉన్న సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్తూ వినతిపత్రాలు అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన నాయకులు ప్రజా సమస్యలను త్వరితగతిన అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి మండల ఇంచార్జ్ ప్రభాకర్ రెడ్డి, ఖాజాపీర్, నారాయణమూర్తి, ప్రిన్సిపాల్ మధు, వెంకటేష్, మనోహర్, దాసు పాల్గొన్నారు.



## తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష: ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత

**మహానంది,ఆగస్టు 03 (నంది పత్రిక):-** తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని ఐసీడీఎస్ సూపర్వైజర్ తోట కవిత పేర్కొన్నారు.సోమవారం మహానందిలోని హెల్త్ సబ్ సెంటర్లో ప్రపంచ తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆహారమని, వ్యాధులు రాకుండా రక్షిస్తాయి అన్నారు. పుట్టిన గంటలోపు శిశువుకు తల్లి పాలు ఇవ్వడం ద్వారా ఆరోగ్యానికి బలమైన పునాది ఏర్పడుతుందన్నారు.మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలని, తద్వారా అస్తమా, ఎలర్జీ, ఇమ్యూనిటీ లోపం, బీపీ, బ్లడ్‌క్యాన్సర్, డయాబెటిస్, ఎదుగుదల లోపం వంటి రుగ్మతల నుంచి బిడ్డను కాపాడవచ్చు అన్నారు.తల్లి పాలు ఇవ్వడం వల్ల బిడ్డకు, తల్లికి కలిగే లాభాలను చెప్పారు. తల్లి తీసుకోవలసిన ఆహార నియమాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పుష్పకళ,బాలింతలు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# జిల్లాలో (ఏపీ టెట్) జూన్ 2026 పరీక్షలు పగడ్బందీగా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి






### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్,ఆగస్టు3 నంది పత్రిక** జిల్లాలో (ఏపీ టెట్) జూన్ 2026 పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం (ఏపీ టెట్ ) జూన్ 2026 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖాధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో (ఏపీ టెట్ ) జూన్ 2026 పరీక్షలు నిర్వహణకు పకడ్బందీగ అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు తెలియజేశారు. జిల్లాలోని భీమవరం పట్టణంలో ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, చిన్న అమిరం, దంతులూరి నారాయణరాజు కాలేజ్, బలుసు ముడి నందు రెండు పరీక్షా కేంద్రాలలో ఆగస్టు 5వ తేదీ నుండి 16వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతిరోజు రెండు సెషన్స్ లో ఆన్లైన్ విధానంలో పరీక్షలు జరుగుతాయని, మొదటి సెషన్ ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండవ సెషన్ మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆన్లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ పరీక్షలకు 4,812 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల నిరంతర పర్యవేక్షణకు ఇద్దరు విభాగాధికారులను, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ ను నియమించినట్లు తెలియజేశారు. పరీక్షల నిర్వహణ సమయంలో పరీక్ష కేంద్రాల సమీప ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ వారిని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు మౌలిక వసతులైన టాయిలెట్స్, త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం సంబంధిత రూట్లలో ఆర్.టి.సి బస్సులు అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధిలో ఎక్కడ కూడా జిరాక్స్ కేంద్రాలు, ఇంటర్నెట్ సెంటర్లు మూసి ఉంచేలా సంబంధిత తహసిల్దార్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి వైద్య సిబ్బందిని, అవసరమైన మందులను, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలన్నారు. పరీక్షలు సజావుగా శాంతియుత వాతావరణంలో జరిగేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్ప శ్రీ, డిఆర్ఓ పి. ప్రభాకర్, డ్వామా పిడి డాక్టర్ కె. సి హెచ్ అప్పారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఈ.నారాయణ, జిల్లా రవాణా శాఖ అధికారి, డిఎం అండ్ హెచ్ ఓ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# డీఎస్సీ అక్రమాలపై మైదుకూరులో వైఎస్సార్సీపీ టౌన్ హాల్ సమావేశం

**కడప నంది పత్రిక ప్రతినిధి జూలై 03** వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరులోని వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం డీఎస్సీ నియామకాలపై టౌన్ హాల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




ఈ సందర్భంగా శెట్టిపల్లి రఘురామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో ఏ శాఖ కూడా సమర్థంగా పనిచేయడం లేదని విమర్శించారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారని, ఉపాధ్యాయ నియామకాలైన డీఎస్సీలో కూడా అవినీతి చోటుచేసుకుందని ఆరోపించారు. డీఎస్సీ అక్రమాలకు సంబంధించిన ఆధారాలు చూపించినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని, మెరిట్ జాబితా విడుదల చేసే ధైర్యం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఉందా అని ప్రశ్నించారు.క్రీడల్లో బంగారు పతకం సాధించిన అభ్యర్థికి ఉద్యోగం ఇవ్వకుండా ఇతరులకు అవకాశం కల్పించడం అవినీతికి నిదర్శనమని ఆరోపించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై కేసులు పెట్టి భయపెట్టే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. డీఎస్సీ నియామకాలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ అక్రమాలకు నిరసనగా ఆగస్టు 6, 7, 8, 9 తేదీల్లో మైదుకూరులో రిలే నిరాహార దీక్షలు, ఆగస్టు 10న వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు శెట్టిపల్లి రఘురామిరెడ్డి ప్రకటించారు.

# పొగాకు రైతులను ఆదుకోలేని జగన్‌కు రైతుల గురించి మాట్లాడే హక్కు లేదు మంత్రి అచ్చెన్నాయుడు

**- జగన్ హయాంలో రైతులు కష్టాల్లో ఉంటే ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషించింది**

**- కూటమి ప్రభుత్వం రైతులకు భరోసాగా నిలిచింది**



**అమరావతి బ్యూరో చీఫ్, ఆగస్టు 3 నంది పత్రిక** రైతుల సంక్షేమం విషయంలో గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇప్పుడు రైతులపై ప్రేమ ఉన్నట్టుగా మాట్లాడటం జగన్ మోహన్ రెడ్డికి ఏమాత్రం తగదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఐదేళ్ల పాలనలో పొగాకు రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయినా వారికి అండగా నిలవడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందని అన్నారు. ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కేవలం 12.93 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలుతో చేతులు దులుపుకుని రైతులను మార్కెట్ కరుణకే వదిలేసిందని మండిపడ్డారు. రైతులకు శాశ్వత ఉపశమనం కలిగించే చర్యలు తీసుకోవడంలో, మార్కెట్‌లో సమర్థవంతంగా జోక్యం చేసుకోవడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పొగాకు రైతుల సమస్యలను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని కార్యాచరణ ప్రారంభించిందని మంత్రి తెలిపారు. గత ఏడాదిలోనే సుమారు 25 మిలియన్ కిలోల హెచ్‌డీ బర్లీ పొగాకును రూ.270 కోట్ల విలువతో కొనుగోలు చేసి వేలాది మంది రైతులకు అండగా నిలిచామని చెప్పారు. అలాగే ఎఫ్‌సీవీ (వర్జీనియా) పొగాకు రైతులను ఆదుకునేందుకు లో, ఆఫ్ స్టైల్ రకాల పొగాకుకు కిలోకు రూ.10ల ఏపీ ప్రభుత్వ ప్రోత్సాహకం అందజేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ.100 కోట్ల ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. సుమారు 100 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి పొగాకు రైతుకు రూ.50 వేల వరకు వడ్డీలేని రుణాలు అందించే కేంద్ర కార్యాచరణ కొనసాగుతోందన్నారు. రైతులకు మార్కెట్ భరోసాతో పాటు ఆర్థిక తోడ్పాటు కూడా అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వంతో నిరంతర సమన్వయంతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయాన్ని సాధించిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఖరీఫ్-2026 సీజన్‌కు సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ( పి ఎం ఎఫ్ బి వై) కింద అన్ని ఖరీఫ్ పంటలకు పంటల బీమా నమోదు, ప్రీమియం చెల్లింపు గడువును ఆగస్టు 15 వరకు పొడిగించేలా కేంద్ర వ్యవసాయ శాఖ, బీమా సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా చర్చలు జరిపిందన్నారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడంతో ఈ నిర్ణయం సాధ్యమైందని చెప్పారు.ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావం, ఇతర అనివార్య పరిస్థితుల వల్ల కలిగే పంట నష్టాల నుంచి రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంలో పంటల బీమా కీలక రక్షణగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. అందువల్ల రుణగ్రహీతలు, రుణేతర రైతులు అనే తేడా లేకుండా అర్హులైన ప్రతి ఒక్క రైతు కూడా ఇన్సూరెన్స్ కట్టుకోవాలని , అతి తక్కువ ప్రీమియం ధరను రైతులు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, వ్యవసాయ అధికారులు రైతులకు పూర్తి అవగాహన కల్పించి, ఇన్సూరెన్స్ కట్టించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు ఆగస్టు 15లోపు పంటల బీమాలో నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతుల కష్టసుఖాలు తెలియని వారు ఇప్పుడు రైతు ప్రేమ గురించి మాట్లాడటం విడ్డూరమని, మాటలతో కాదు… చేతలతో రైతులకు అండగా నిలవడం కూటమి ప్రభుత్వ నిబద్ధత అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# కలెక్టరేట్ లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం





### ఎముకల సాంద్రత పరీక్షలు చేయించుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ

**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 3 నంది పత్రిక** భీమవరం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ స్వయంగా పాల్గొని ఎముకల సాంద్రత పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, సుమారు రూ.1500 వరకు ఖరీదు చేసే ఈ ఎముకల సాంద్రత పరీక్షను ఇక్కడ ఉచితంగా అందిస్తున్నారని ఈ పరీక్షలను చేయించుకుని వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వైద్యుల సలహా మేరకు ఐమిల్ ఫార్మాస్యూటికల్స్ ఇండియా లిమిటెడ్ ఆయుర్వేద వారు ఉచితంగా ఇస్తున్న మందులు వేసుకొని తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని ఆమె సూచించారు. నిరంతర పని ఒత్తిడిలో ఉండే ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదనే ఉద్దేశంతోనే ఈ శిబిరాన్ని కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన ఆయుర్వేద వైద్యులు రోగులను పరీక్షించి, ఉచితంగా మందులను పంపిణీ చేస్తారని ఆమె అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మరియు పీజీఆర్ఎస్ ( పి జి ఆర్ ఎస్) కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలు ఉచితంగా పరీక్షలు చేయించుకుని, లబ్ధి పొందాలని ఆమె అన్నారు. ముఖ్యంగా మహిళలు 30 సంవత్సరాల వయస్సు దాటిన తర్వాత శరీరంలో కాల్షియం లోపించి, ఎముకలు బలహీనపడే అవకాశం ఎక్కువగా ఉంటుందని, కాబట్టి మహిళలు ఖచ్చితంగా ఈ పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాలు మేరకు మందులు వాడాలని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పి ప్రభాకర్, డి సి హెచ్ ఎస్ డా. పి సూర్యనారాయణ, ఆయుష్య శాఖ డాక్టర్ శ్రీరామ్, ఎంఎన్ఓ అశోక్ బాబు, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి, ఐమిల్ ప్రాంతీయ మేనేజర్ మోహన్ రావు, జి నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలి.

**- ఏపీజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు చెవుల కృష్ణాంజనేయులు డిమాండ్**

**- జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత సానుకూలంగా స్పందించిన కలెక్టర్**

**గుంటూరు, బ్యూరో చీఫ్ ఆగస్టు 3: నంది పత్రిక** అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరం (ఏపీజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు చెవుల కృష్ణాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలతో కూడిన వినతిపత్రాన్ని గుంటూరు జిల్లా కలెక్టర్ సి. ఎం. సాయికాంత్ వర్మ కార్యాలయంలో ఏపీజేఎఫ్ గుంటూరు జిల్లా కమిటీ ప్రతినిధులు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వినతిపత్రంలోని అంశాలను అధికారులకు వివరించగా, వాటిని సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కృష్ణ ఆంజనేయులు మీడియాకు తెలిపారు.వినతిపత్రంలో గుంటూరు జిల్లాలో ఇంకా అక్రెడిటేషన్ కార్డులు పొందని అర్హులైన జర్నలిస్టులకు వెంటనే అక్రెడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు.జిల్లా కేంద్రంలో మీడియా సమావేశాలు నిర్వహించుకునేందుకు అన్ని సౌకర్యాలతో కూడిన శాశ్వత ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటు చేయాలని కోరారు.జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో అమలవుతున్న 50 శాతం ఫీజు రాయితీని సీబీఎస్ఈ సిలబస్ అమలు చేస్తున్న అన్ని ప్రైవేటు పాఠశాలల్లోనూ తప్పనిసరిగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రైవేటు జూనియర్, డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు కూడా 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరారు. 60 ఏళ్లు నిండిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీజేఎఫ్ నాయకులు రంగారావు, సూర్యనాయక్, సుభాష్, చిగురుపాటి సూర్యనారాయణ, జహరుల్లా, ఎస్.డి. హలీమ్, కేఎల్ శర్మ, బొప్పరాజు శ్రీనివాసరావు, వెంకట్రావు రాజేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలు నుండి స్వీకరించిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి.



### ఈ రోజు పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్లులలో వచ్చిన అర్జీలు 295. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...

**ఏలూరు బ్యూరో చీఫ్, ఆగస్టు 3 నంది పత్రిక:** జిల్లా కలెక్టరేటు గోదావరీ సమావేశ మందిరంలో సోమవారం ప్రజా ఫిర్యాదులు పరిష్కార వ్యవస్థ ( మీ కోసం) కార్యక్రమానికి జిల్లా స్థాయీ అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి యం.శ్రీదేవి, నూజివీడి సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎల్.దేవకీదేవి, ఆర్డీవో కె.లక్ష్మిప్రసన్నలు ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ అర్జీలు పునరావృతం కాకుండా లబ్ధిదారులు సంతృప్తిని దృష్టిలో ఉంచుకుని, నాణ్యమైన పరిష్కారం అందించాల్సిన బాధ్యత అధికారులుపై ఉందని స్పష్టం చేశారు. ప్రతి అర్జీని అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించి నిర్ణీత గడువులోపుగా పూర్తిస్థాయి చెయ్యాలని, పరిష్కారం చేయటంలో కాలయాపన చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి సమస్యమూల కారణాలను తెలుసుకుని, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజలు మళ్ళీ అదే సమస్యతో అర్జీలు పెట్టాల్సిన పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ద్వేషించారు ద్వారకాతిరుమల మండలం నారాయణపురంకు చెందిన నక్కా అవినాష నా తండ్రి ప్రమాదంలో మరణించారు. అమ్మ లేదు తమ్ముడు దివ్యాంగుడు పింఛను మంజూరు చెయ్యాలని కోరారు, ఏలూరు మండలం వెంకటాపురం నివాసి సకల అమన్ రమణ మా స్థలంలో అనుమతి లేకుండా 33 కెవి సబ్ స్టేషను వేశారని, వేరేచోటకు మార్చాలని కోరారు, వేలేరుపాడు మండలం తూర్పుమెట్ట గ్రామనివాసి ఆర్&ఆర్ ప్యాకేజీలో కొంత బకాయిలు ఉన్నాయని, ఇప్పించాలని కోరారు, పెదపాడు మండలం సత్యవోలు గ్రామానికి చెందిన మరడ రమేష్ మాపంట పొలాలకు సాగునీరు రాకుండా కొంతమంది అడ్డుపడు తున్నారని, సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సమస్య మీది.. పరిష్కార మార్గం మాది.





## పరిష్కరించదగ్గ అన్ని సమస్యలును పారదర్శకంగా, సత్వరమే పరిష్కరించాలి..

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్‌లో అందిన ఫిర్యాదులను స్వీకరించటం తో పాటు సమస్యలను పరిష్కరించడం ముఖ్యం

## పీజీఆర్ఎస్‌లో 168, రెవెన్యూ క్లినిక్‌లో 32 దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 3 నంది పత్రిక** జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులను అధికారులు స్వీకరించి ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత శాఖల అధికారులకు వెంటనే సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌తోపాటు జిల్లా జాయింట్ కలెక్టర్ కె. ఆర్. కల్పశ్రీ, ఇంచార్జి రెవెన్యూ అధికారి పి. ప్రభాకర్, పీజీ ఆర్ ఎస్ నోడల్ అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డాక్టర్ ఎ సి హెచ్ . అప్పారావు తదితర అధికారులు పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ లో ఇచ్చిన ఫిర్యాదులు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య తీవ్రతను స్వయంగా తెలుసుకున్నప్పుడే పరిష్కార మార్గం సులువుగా ఉంటుందని అన్నారు. జిల్లా అధికారులు తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య పరిష్కార అన్వేషణకు కృషి చేయాలని అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్‌లలో అందుతున్న ప్రతి ఫిర్యాదును నిబంధనల మేరకు నిర్దేశిత గడువు లోపల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని తెలిపారు.కేవలం అర్జీలను క్లోజ్ చేయడం ముఖ్యం కాదని, క్షేత్రస్థాయిలో అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన, శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. అధికారులు రీ-ఓపెన్ (మళ్లీ వచ్చే) అర్జీల సంఖ్య తగ్గాలని అన్నారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యల తీవ్రత, వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని అన్నారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఒకే సమస్యపై ప్రజలు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన పరిస్థితి రాకుండా శాశ్వత పరిష్కారాలపై అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 168 దరఖాస్తులు, అలాగే రెవెన్యూ క్లినిక్‌లో 32 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. అందిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపించి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భీమవరం మండలం, తుందురు గ్రామం నుండి పులపర్తి గోపి రీ సర్వే అనంతరం అడంగలలో 50 సెంట్లు భూమి కి బదులుగా 45 సెంట్లు మాత్రమే చూపిస్తున్నది తన భూమి విస్తీర్ణం 50 సెంట్లుగా పునరుద్ధరించి సంబంధిత రెవిన్యూ రికార్డులు సవరించాలని కోరారు. నరసాపురం మండలం, లక్ష్మణేశ్వరం గ్రామం నుండి చాగంటి వెంకటరమణ, బి.గౌరీపతి తదితరులు గ్రామంలో జోనానగర్ లో మురికిబోది పూడిక పోయినందున నివాసాలు వాడకం నీరు మరియు (వర్షపు నీరు) పారుదలలేక ఎక్కడికక్కడే నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. విపరీతంగా దోమల పెరిగి అనారోగ్యాలకు గురి అవుతున్నారు.వెంటనే మురుగు బోది తవ్వించే చర్యలు తీసుకోవాలని కోరారు. అత్తిలి మండలం అత్తిలి గ్రామం నుండి కుంచాడ సత్యనారాయణ, కిలపర్తి రామకృష్ణ, పిసిని సుబ్బారావు, రౌతు లచ్చన్న చిన్న సన్న కారు రైతులు వారి వ్యవసాయ భూములను ఆనుకుని ఉన్న పవన్ జితేంద్ర ప్రసాద్ సంబంధించిన 2.80 ఎకరముల భూమిని ఉప్పు నీటి రొయ్యలు చెరువుగా మార్చి అనధికారికంగా సాగు చేస్తున్నందున పంట భూములు సౌడు భూములుగా మారి భారీ నష్టం జరుగుతుంది. చర్యలు తీసుకుని పంట భూములకు నష్టం జరగకుండా కాపాడాలని కోరారు.సాధనాల వెంకట మురళి భీమవరం మున్సిపాలిటీ 26 వార్డు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాను ఏటువంటి ఆధారమూ లేదు ప్రభుత్వ పింఛన్ మంజూరు చేయాలని కోరారు. ఉండి మండలం యండగండి గ్రామం నుండి వీరా బోగమ్మ తనకు గ్రామంలో సర్వే నవంబర్ 35లో 0.48 సెంట్లు భూమి ఉన్నది అని స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ వెబ్ సైట్ నందు అగ్రికల్చర్ ల్యాండ్ అని కాకుండా సైట్ ల్యాండ్ నమోదయున్నది అందు వలన రిజిస్ట్రేషన్ చార్జి ఎక్కువగా ఉన్నది విచారణ జరిపి అగ్రికల్చర్ ల్యాండ్ గా చూపించాలని కోరారు. భీమవరం మండలం దిరుసుమరు గ్రామము నుండి తలకాయల భూషణం తన పది సంవత్సరముల కుమారుడు మానసిక వైకల్యంతో బాధపడుతున్నాడు సదరం సర్టిఫికెట్ ఒక సంవత్సరం కాలపరిమితికి మాత్రమే ఇచ్చారు. మరల రెన్యువల్ చేసి ప్రభుత్వం అందిస్తున్న 15 వేల రూపాయలు పెన్షన్ మరియు మూడు చక్రముల సైకిల్ మంజూరు చేయాలని కోరారు. వయోవృద్ధులు, వికలాంగులు, నడవలేనివారు తమ పరిధిలోని మండలాల్లో అధికారులకు తమ సమస్యల అర్జీలను దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. పరిష్కరించ దగ్గ ప్రతి అర్జీని కచ్చితంగా పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు ,వయోవృద్ధుల సంక్షేమ ట్రిబునల్ సభ్యుల మేళం దుర్గాప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.





## ఏపి టెట్ (టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్) 2026 పరీక్షలు నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తిచెయ్యాలి.

### జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...



**ఏలూరు, బ్యూరో చీఫ్ ఆగస్టు3‘ నంది పత్రిక:** జిల్లా కలెక్టరేటు గోదావరీ సమావేశ మందిరంలో సోమవారం ఎపి టెట్ పరీక్షలు నిర్వహణకు తీసుకోవలసిన చర్యలుపై సంబంధిత శాఖలు అధికారులతో జిల్లా కలెక్టరు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఆగస్టు 05వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరగనున్న టెట్ పరీక్షలు నిర్వహణకు జిల్లాలో 02 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఏలూరు-వట్లూరు సిద్ధార్థ క్వెస్ట్ సిబిఎస్ఇ స్కూలులో 05-08-2026 టూ 21-08-2026 వరకూ, ఏలూరు - వట్లూరు శ్రీ సిఆర్ రెడ్డి ఇంజనీరింగు కాలేజీలో 09-08-2026 టూ 16-08-2026 వరక పరీక్షలు జరుగుతాయని అన్నారు. పరీక్షలు మొదటి షిఫ్ట ఉదయం 9:30 గంటలు నుండి మధ్యాహ్నం 12.00 గంటలు వరకు, రెండవ షిఫ్ట మధ్యాహ్నం 2.30 గంటలు నుండి సాయంత్రం 5.00 గంటలు వరకు పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. ఏపి టెట్ పరీక్షలకు జిల్లాలో 4,625 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలు వద్ద 144 సెక్షన్ అమలు చెయ్యాలని సూచించారు. పరీక్షకేంద్రాలు సమీపంలో ఎటువంటి జిరాక్స్, నెట్ సెంటర్లు లేకుండా మూసివేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలు వద్ద ఎటువంటి విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ సిబ్బందిని ఏర్పాటు చెయ్యాలని వైద్యఆరోగ్య శాఖ వారికి ఆదేశించారు. దివ్యాంగులకు మొదటిగతిలో పరీక్షలు వ్రాసేలా చూడాలని, వారికి మూడు చక్రాలు వాహనం, ఒక సహాయకుని సిద్ధం చెయ్యాలని సూచించారు. త్రాగునీరు, శానిటేషన్, మౌళిక సదుపాయాలు ఏర్పాటు చెయ్యాలని ఆయా శాఖలు అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయాల్లో ఆయా రూట్లలో బస్సులు అంతరాయం లేకుండా తిరిగేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జిల్లా విద్యాశాఖ యం.వెంకటలక్ష్మమ్మ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.యు. శోభ, ఏపీఎస్ ఆర్టీసీ ప్రజారవాణా అధికారి ఎస్.కె.షబ్నమ్, నగర పాలకసంస్థ కమీషనరు ఏ.భానుప్రతాప్, సంబంధిత శాఖలు అధికారులు పాల్గొన్నారు.

## రచయిత షేక్ మహమ్మద్ ఖాజాను కలిసిన కవి షేక్ హాజీ గౌస్



**ఖాజీపేట నంది పత్రిక ప్రతినిధి జూలై 03** వైఎస్సార్ కడప జిల్లా ఖాజీపేటకు చెందిన సూక్ష్మ నిర్మాణాల కళాకారుడు, కవి షేక్ హాజీ గౌస్ సోమవారం పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు, రచయిత షేక్ మహమ్మద్ ఖాజాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖాజీపేట చరిత్ర, సాహిత్యం, చారిత్రక విశేషాలపై ఇద్దరూ చర్చించారు. ఉమర్ ఫరూక్ ఖాన్ రచించిన “భారతీయ ముస్లిమ్స్ లెజెండ్స్“ పుస్తకాన్ని షేక్ హాజీ గౌస్ రచయిత షేక్ మహమ్మద్ ఖాజాకు అందజేశారు. ప్రతిగా షేక్ మహమ్మద్ ఖాజా “ఉదయగిరి వైభవంచరిత్ర“ పుస్తకాన్ని షేక్ హాజీ గౌస్‌కు బహూకరించారు. ఈ సందర్భంగా చరిత్ర, సాహిత్య పరిరక్షణకు పరస్పరం కృషి చేయాలని ఆకాంక్షించారు.

# జిల్లాలో తల్లికి వందనం పథకం కింద అర్హులైన ప్రతి తల్లుల ఖాతాలకు డబ్బులు జమ చేయడం జరిగింది

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం, బ్యూరో చీఫ్ ఆగస్టు 3 నంది పత్రిక** పి జి ఆర్ ఎస్ సమావేశం అనంతరం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ అంశాలపై సమీక్షించారు. జిల్లాలో తల్లికి వందనం పథకం కింద అర్హులైన ప్రతి తల్లుల ఖాతాలకు డబ్బులు జమ చేయడం జరిగిందని అన్నారు. ఇంకను తల్లికి వందనం పథకం క్రింద జిల్లాలో 440 దరఖాస్తులు పరిష్కరించవలసి ఉన్నదని అన్నారు. వివిధ కారణాల వలన పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యకు పరిష్కార మార్గాలను తెలుసుకొని పరిష్కరించాలని అన్నారు. గ్రామాల్లో సచివాలయం సిబ్బంది లబ్ధిదారుల ప్రతి ఇంటికి వెళ్లి దరఖాస్తు పెండింగ్ కారణాలను తెలుసుకొని వెంటనే పరిష్కరించి తమ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను పై అధికారులకు పంపవలసినదిగా తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలకు సంబంధించి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. పి జి ఆర్ ఎస్ ఫిర్యాదులను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఫ్రీ ఆడిట్ సజావుగా సాగుతున్నదని అన్నారు. దరఖాస్తుల ఎండార్స్మెంట్ విషయంలో జిల్లా అధికారులు శ్రద్ధ తీసుకోవాలని తెలియజేశారు. పి జి ఆర్ ఎస్ కు సంబంధించి వివిధ శాఖలలో పెండింగ్లో ఉన్న అన్ని దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి పూర్తి చేయాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఏ విషయంపై ప్రత్యేక దృష్టిని సారించాలని అన్నారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయి పర్యటనకు విచ్చేసిన అనంతరం తమకు అందుబాటులో ఉన్న ప్రతి పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, ప్రభుత్వ హాస్టల్స్, ప్రాథమిక వైద్యశాలలను తప్పక పరిశీలించాలని అన్నారు. దీనివలన ప్రభుత్వ శాఖల పనితీరు పట్ల ప్రజలకు పూర్తిస్థాయి నమ్మకం కలుగుతుందని అన్నారు. పి.హెచ్.సిలను సందర్శించినప్పుడు అక్కడ జరుగుతున్న ప్రొసీజర్ సరిగ్గా జరుగుతున్నది లేనిది గమనించాలని అన్నారు. ఏమైనా అవకతవకలు జరిగినట్లు గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని పేర్కొన్నారు.సాంఘిక సంక్షేమ, బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ లోని అభ్యసిస్తున్న విద్యార్థుకు తమ కెరియర్ గైడెన్స్ కు సంబంధించి పూర్తి స్థాయి అవగాహన కలిగే విధంగా విద్యార్థులకు తెలియజేయాలని అన్నారు. ప్రాథమిక స్థాయి విద్యాభ్యాసం అనంతరం తమకు ఏ ఏ కోర్సులలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయో అట్టి వాటిని ఎంచుకునేలా మార్గదర్శకాలు తెలియజేయాలని అన్నారు. పట్టణ ప్రాంత పరిధిలో ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ గృహాలు మంజూరు కు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో వరి పంట సాగు చేస్తున్న ప్రతి రైతు ఖరీఫ్ సీజన్ కు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద నమోదు చేసుకోవాలని అన్నారు. బీమా ప్రీమియం ఎకరాకు 210 రూపాయలు చెల్లిస్తే 42 వేల రూపాయలు బీమా మొత్తం పొందగలుగుతారని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, వర్షా భావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతాంగం ఆర్థికంగా నష్టపోకుండా మేలు కలిగించాలని ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా పంటబిమాను నమోదు చేసుకుని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి రైతుకు పీఎం ఎఫ్. బి వై పథకంలో నమోదు అయి ఉండటం వలన తమ పంటకు భరోసా కలిగి నిర్భయంగా ఉండవచ్చని అన్నారు. రైతులు పంట రుణాలు కలిగి ఉంటే వాటిలోనే బీమా ప్రీమియం కూడా కలిపి మంజూరు చేయాలని అన్నారు. రైతులు ఎవరైనా బీమా ప్రీమియం చెల్లించ లేకపోతే ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాన్ని కల్పించి బీమా ప్రీమియం కట్టే విధంగా బ్యాంకు అధికారులే బాధ్యత వహించాలని అన్నారు. భీమ ప్రీమియం చెల్లింపుకు ఆగస్టు 15వ తేదీ ఆఖరి రోజుఅని తెలియజేయడమైనదని అన్నారు.

నవ చేతన “ కార్యక్రమం ద్వారా 0-6 సంవత్సరాల వయసు గల చిన్నారులకు సంభవించే దృష్టి, వినికిడి లోపాలను గుర్తించి వెంటనే చికిత్స అందించాలని అన్నారు. దీనివలన భావి భారత పౌరులైన చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసినట్టు అవుతుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల హాజరు శాతం తక్కువగా



ఉన్నదని, దీనిని అంగన్వాడి ఉపాధ్యాయులు పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమం లో భాగంగా వయోజన అమలకు గ్రామ, మండల కేంద్రాలలో నూరు శాతం రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని అన్నారు. ఇటీవల గోదావరిది వరద ముంపు కు గురైన ప్రాంతాలలో వరద ఉధృతి తగ్గుముఖం పట్టినందున ఆయా గ్రామాలలో అంటే అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగు నీరు వంటి మౌలిక సదుపాయాలు ప్రజలకు అందించాలని అన్నారు. పి జి ఆర్ ఎస్ సమస్యల పరిష్కార ప్రగతి మెరుగ్గా ఉన్నప్పటికీ మరింత అంకితభావంతో సమస్యలను పరిష్కరించాలని అన్నారు. తదుపరి సమావేశం నాటికి సమస్యలను పూర్తిగా పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ, జిల్లా రెవెన్యూ అధికారి పి ప్రభాకర్, డ్వామా పిడి డాక్టర్ కే సి హెచ్ అప్పారావు, పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి వై దోసిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

### .సిపిఐ, ఏపీ రైతు సంఘం

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూల్ రూరల్ తాసిల్దార్ కార్యాలయం ముందు ఏపీ రైతు సంఘం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ పార్టీ నగర సహాయ కార్యదర్శి సి మహేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో కురిసిన అరకొర వర్షాలకు కర్నూల్ జిల్లాలో రైతులు లక్షలాది ఎకరాల భూముల్లో పత్తి, కంది ,వేరుశనగ, ఉల్లి, ఆముదం ,జొన్న, సజ్జ పంటలు విస్తారంగా రైతులు వేయడం జరిగిందని వారన్నారు. విత్తనం వేసిన తర్వాత గత రెండు నెలల కాలం నుండి తీవ్ర వర్షా బావ పరిస్థితుల వల్ల వేసిన పంటలు మొలక దశలోనే వాడి పోయాయి అన్నారు. ఎండిపోతున్నాయి. ఇప్పుడు వర్షాలు పడిన పంట పండే పరిస్థితి లేదన్నారు. రైతులు పంటలు వేయడానికి ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తుల దగ్గర, బ్యాంకుల్లోనూ రుణాలు తీసుకుని, విత్తనాలు, ఎరువులు ,సాగు ఖర్చులకోసం విపరీతంగా పెట్టుబడులు పెట్టి నష్టపోయారు అన్నారు. చిల్లిగవ్వ చేతికొచ్చే పరిస్థితి లేదన్నారు. ఆగస్టు ఒకటి రెండు తేదీ లలో సిపిఐ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో పర్యటించి, పంటలు పరిశీలన చేయడం జరిగిందని వారన్నారు. రైతులు తీవ్రంగా ఆవేదన,ఆందోళన చెందుతున్నారని జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని వారన్నారు. తక్షణమే రైతులని ఆదుకోవాలని కర్నూలు జిల్లాలో అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని వారి డిమాండ్ చేశారు. అంతేకాకుండా కరువు సహాయక చర్యలు చేపట్టాలని, పంట వేసి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పంట నష్ట పరిహారం ఇవ్వాలని వారు కోరారు. తక్షణమే ప్రభుత్వం స్పందించాలని




రైతులను ఆదుకోవాలని వారన్నారు. రైతులకు, పేద ప్రజలకు కరువు నివారణ చర్యల కొరకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 15 రకాల వస్తువులను ఉచితంగా పంపించాలని సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగర కార్యవర్గ సభ్యులు బిసన్న. వి. నాగరాజు. సి. కుమార్ .నల్లన్న కిట్టు. ఏఐటీయూసీ నాయకులు అంజి. వెంకటేశ్వరమ్మ. ఏసన్న. దావీదు. నాగరత్నమ్మ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# బిసి యాదవులు, దళితులపై గొడ్డలి పార్టీ ఎమ్మెల్యే దాడి సిగ్గుచేటు

### :- ఉమ్మడి కర్నూలు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరరావు యాదవ్

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూల్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే విరుపాక్షి దళితులపై మరియు బీసీలు యాదవులపై చేసిన దానిని ఖండిస్తూ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అకేపోగుప్రభాకర్, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, స్టేట్ డైరెక్టర్స్ లక్ష్మీనారాయణ విజయ్ కుమార్ ప్రసాద్, సత్రం రామకృష్ణుడు ప్రభాకర్ యాదవ్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ జేమ్స్ మారెన్న ప్రతాప్ మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ నాయకులుమాట్లాడుతూ గొడ్డలి పార్టీ ప్రధాన ధ్యేయంగా బీసీలను, బలహీన వర్గాల వారిని హింసించడం, వారిపై దాడులు చేయడమే ధ్యేయంగా పెట్టుకొని గత ప్రభుత్వంలో పాలించడం జరిగింది. ఇప్పుడు ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అతని సోదరులు మరియు అనుచరులతో దళితులపై యాదవులపై దాడి చేయడం హేయమైన చర్యగా ఖండిస్తూ, వెంటనే ఎమ్మెల్యేకు అతని అనుచరులకు తగిన శిక్షను అమలు చేసి తగిన బుద్ధి చెప్పాలని పోలీసు అధికారులను కోరడం జరిగింది. దళిత మహిళను బట్టలు చింపి ఆమెపై దాడి చేయడం ఒక ఎమ్మెల్యేగా నీ దిగజారుడు తనానికి నిదర్శనం, ఆలూరు నియోజకవర్గంలో



ఆడవారికి ఒక ఎమ్మెల్యేగా ఏమి రక్షణ ఇస్తావని సందర్భంగా ప్రశ్నిస్తున్నాం. యాదవులపై దాడి చేస్తే ఊరుకోబోమని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. టీడీపీ పార్టీ లో మీ గొడ్డలి పార్టీ ఆగడాలు సాగవని మీరు దానికి తగిన మూల్యం చెల్లించవలసి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరిస్తూ బీసీలకు ఎస్సీలకు ఎస్టీలకు ఎల్లవేళలా అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీమాత్రమే అన్నారు.

# డిఎస్సి అక్రమాల పై నిరసన ర్యాలీలు.. మాజీ ఎమ్మెల్యే



**బనగానపల్లె ఆగస్టు 3నందిపత్రిక** ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో జరిగిన అక్రమాల పై వైయస్సార్ పార్టీ ఆదేశాల మేరకు 6,7,8,9 తేదీలలో బనగానపల్లె లో చేపట్టబోయే నిరసన ర్యాలీలకు మీరంతా సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం బనగానపల్లె వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయం నందు డిస్సీ అక్రమాల పై వైఎస్సార్సీపీ పార్టీ టౌన్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ధగా డిస్సీ అక్రమాలకు నిరసనగా విద్యాశాఖ మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలంటూ మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.కార్యక్రమానికి వైఎస్సార్సీపీ నాయకులు కర్రా హర్షవర్ధన్ రెడ్డి,గుండం సూర్యప్రకాశ్ రెడ్డి, అత్తర్ జాహిద్ హుస్సేన్, బీవీ నాగార్జున రెడ్డి,సన్నల జనార్ధన్ రెడ్డి,అంబటి రవి రెడ్డి,జిల్లెళ్ళ శంకర్ రెడ్డి,శ్రీనివాస నాయక్,ఈశ్వర్ నాయక్,దండు మధు, సురేష్ కుమార్,సుబ్బు తల్లం, గులంనాభిపేట రఘు రెడ్డి,రాంభూపాల్ రెడ్డి,జస్వంత్ రెడ్డి, జిటి వెంకటరామిరెడ్డి,తోట బుచ్చిరెడ్డి,నీలి శ్రీనివాసులు,సూర కిషోర్,గోపవరం గోపాల్ రెడ్డి,కొత్తపేట రమణ,కైప ప్రతాప్ రెడ్డి,కైప మురళీమోహన్ రెడ్డి,ఎర్రగుడి రామసుబ్బారెడ్డి,నందవరం తులసీశ్వర్ రెడ్డి,వెంకటాపురం శ్రీనివాస రెడ్డి,యాగంటిపల్లె శంకర్ రెడ్డి,యనకండ్ల శంకర్ రెడ్డి,సంజీవ్ గౌడ్,జోళపురం తిరుపాలు,పోలూరు కృష్ణ,ఎంపిటిసి వెంకట సుబ్బయ్య,టంగుటూరు సురేష్ కుమార్ రెడ్డి,మహానంది రెడ్డి,మీరపురం మనోహర్, సాదక్ , ఈసారి రాము,గౌండా వలి,పలుకూరు బాలుడు,గౌండా కంబగిరి,తెలుగుపేట మద్దయ్య,గాజుల వలి,మీరెసెన్ అబ్బాస్,మెకానిక్ అబెద్, మూర్తుజ హుస్సేన్, చెర్వుపల్లి పుల్లయ్య,వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు.



# ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గడువు పొడిగింపు

### ఏవో కిషోర్ కుమార్ రెడ్డి

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 3 నంది పత్రిక** ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన భీమా గడువు ఈనెల 15వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో ఖరీఫ్ సీజన్లో ఇంకా పలుచోట్ల వర్షాలు ఆలస్యంగా కురవడం, సాగు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో రైతుల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. గడువు పొడిగింపుతో ఇప్పటివరకు భీమా నమోదు చేసుకొని రైతులు తమ పంటలకు భీమా రక్షణ పొందే అవకాశం ఉందన్నారు. మిగతా పంటలతో పాటు వరి పంట వేసిన రైతులు కూడా ఈనెల 15వ తేదీలోగా భీమా చేయించుకోవాలని ఆయన తెలిపారు



# "కార్డియాలజీ యూనివర్సిటీ టాపర్ డా. పర్వేజ్ నవాజ్. డాక్టర్ రామకృష్ణారెడ్డి స్మారక అవార్డు" ..

### గోల్డ్ మెడల్ ప్రధానం చేసిన . ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్ చంద్రశేఖర్



**కర్నూల్ సిటీ, నంది పత్రిక** పూర్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, కార్డియాలజీ హెచ్ ఓ డి కీ.శే. డాక్టర్ రామకృష్ణారెడ్డి సేవలు అభినందనీయం అని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ పి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కర్నూలు మెడికల్ కాలేజీలోని కార్డియాలజీ సూపర్ స్పెషాలిటీ భాగంలో పూర్వ వైస్ ప్రిన్సిపల్ కార్డియాలజీ విభాగపు హెచ్ఓడి కీర్తిశేషులు డాక్టర్ రామకృష్ణారెడ్డి మెమోరియల్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సీనియర్ వైద్యులు డాక్టర్ రామకృష్ణారెడ్డి కార్డియాలజీ విభాగానికి ఎంతో ఉత్తమ సేవలందించారని వారి అడుగుజాడల్లో డిపార్ట్మెంట్ ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమని తెలిపారు. యూనివర్సిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఫిజియోథెరపీ నర్సింగ్ పారామెడికల్ కాలేజీలు ప్రారంభించినందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వైద్య విద్యను మరింత పటిష్టం చేసి కీలక శాస్త్ర పరిశోధన వైపు అడుగులు వేయిస్తున్నామన్నారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి కుమారుడు విజయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ గోల్డ్ మెడల్ ను ప్రతి సంవత్సరం కర్నూల్ మెడికల్ కాలేజీలో కార్డియాలజీ సూపర్ స్పెషాలిటీ లో మొదటి స్థానం సాధించిన వారికి అందిస్తున్నామని తెలిపారు. ప్రతిసారి కర్నూల్ మెడికల్ కాలేజీ డిఎం విద్యార్థులే యూనివర్సిటీ టాపర్ గా వస్తున్నారని ఇది చాలా సంతోషమని తెలిపారు. బివిస్సి పారా మెడికల్ విద్యార్థులు తమ సమస్యల గురించి వినతిపత్రం అందించారు. వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంఏలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ, హాస్పిటల్ సూపర్డింట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, కార్డియాలజీ విభాగాధిపతి డా. ఆదిలక్ష్మి,ఐఎంఏ సెక్రటరీ డాక్టర్ రామేశ్వర్ రెడ్డి, డిప్యూటీ సూపర్ండెంట్ వైస్ ప్రిన్సిపల్ డా. శ్రీరాములు, డాక్టర్ లక్ష్మి, అసోసియేట్ ప్రొఫెసర్ ,డా. లలిత కుమారి,డా. ప్రశాంత్, అసిస్టెంట్ ప్రొఫెసర్ లు డా. కిరణ్ కుమార్ రెడ్డి, డా.రవి కిరణ్,డా. రాజ్ కుమార్,డా. హిమబిందు, సీనియర్ కార్డియాలజీ టెక్నీషియన్ లురమేష్, శివుడు, ఈసీజీ టెక్నీషియన్ తిరుమల్ రావ్, మనోహర్, పీజీ వైద్యులు స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.


# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 104 ఫిర్యాదులు.

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 104 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...** 1) నా కుమారుడు నా పోషణ చూసుకోకుండా, నా ఇంటిని ఆక్రమించి అద్దె వసూలు చేసుకుంటున్నాడని , ఎలాంటి జీవనాధారం లేకుండా చేశాడని కర్నూలు వన్ టౌన్ కు చెందిన రమేష్ ఫిర్యాదు చేశారు. 2) మా 3 ఎకరాల పొలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్య తీసుకోవాలని కోడుమూరు మండలం, బైన్ దొడ్డి గ్రామానికి చెందిన నాగరాజు ఫిర్యాదు చేశారు. 3) నా భర్త మరణించిన తర్వాత పిల్లలను పెంచి పెద్ద చేశానని, ప్రస్తుతం కుమారుడు, కోడళ్ళు కలిసి ప్రతి రోజు వేధిస్తూ , ఇల్లు తమ పేరు పై రాసి ఇవ్వాలని ఒత్తి డి చేస్తూ , ఇంటి నుండి బయటకు వెళ్ళి పొమ్మని ఇబ్బంది పెడుతున్నారని కర్నూలు శరీఫ్ నగర్ కు చెందిన వెంకటలక్ష్మమ్మ ఫిర్యాదు చేశారు. 4) నగరంలోని శ్రీరామ థియేటర్ నుంచి ఆర్ఎస్ రోడ్డు వరకు బంగారుపేట మీదుగా వెళ్లే రహదారిలో చేపల కేంద్రం వద్ద శుద్ధి చేసే వాహనాలను రోడ్డుపైనే నిలిపివేయడం, కొన్ని దుకాణాలు రహదారిని ఆక్రమించడం వల్ల పాదచారులు, మహిళలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కర్నూలు బంగారుపేటకు చెందిన వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. 5) మా పై దాడి చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆస్పరి మండలం, కోటకొండ గ్రామానికి చెందిన సుమలత ఫిర్యాదు చేశారు. 6) రూ. 16 లక్షల విలువ గల మిరప పంటను తీసుకెళ్ళి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని క్రిష్ణగిరి మండలం, కోయిలకొండ గ్రామానికి చెందిన మండ్లశ్రీకేశులు ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , సిఐలు శివశంకర్, రామయ్య నాయుడు, ఇస్మాయిల్ లు పాల్గొన్నారు.



# టీఎంసీకి సుభాష్ చంద్రబోస్ మనవడి రాజీనామా

నేతాజీ సుభాష్ చంద్రబోస్ మనవడు చంద్రకుమార్ బోస్ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీకి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతోనే తాను పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన సోమవారం ప్రకటించారు. ఈ అనూహ్య పరిణామంపై టీఎంసీ అధిష్ఠానం స్పందించాల్సి ఉంది.చంద్రకుమార్ బోస్ రాజకీయ ప్రస్థానం గత కొంతకాలంగా చర్చనీయాంశంగా మారింది. 2016లో ఆయన బీజేపీలో చేరారు. ఆ పార్టీ తరఫున 2016 అసెంబ్లీ ఎన్నికల్లో, 2019 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి పరాజయం పాలయ్యారు. పశ్చిమ బెంగాల్ బీజేపీ ఉపాధ్యక్షుడిగా కూడా ఆయన బాధ్యతలు నిర్వహించారు. అయితే, నేతాజీ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లడంలో బీజేపీ విఫలమైందని ఆరోపిస్తూ 2023లో ఆ పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం, 2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఆయన తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అయితే, టీఎంసీలో చేరిన కొద్ది కాలానికే పార్టీని వీడటం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. బీజేపీ తర్వాత టీఎంసీకి కూడా ఆయన స్వస్తి పలకడంతో, బోస్ తదుపరి రాజకీయ అడుగులు ఎటువైపు ఉంటాయనే దానిపై సర్వత్రా చర్చ మొదలైంది.

# రైతుల పంటలను పరిశీలించిన శాస్త్రవేత్త బృందం

### - ఏవో అమ్మిరునిసా బేగం

**కొత్తపల్లి – నంది పత్రిక :** గ్రామాలలో వేసిన వ్యవసాయ పంటలను నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ సంస్థ శాస్త్రవేత్తల బృందం ,డాక్టర్. మంజునాథ్, ఫరీదా పంటలను పరిశీలించి, ఎల్ నినో ద్వారా ఏర్పడిన వాతావరణ పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించారని ఏవో అమ్మిరున్నిసా బేగం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఏర్పడిన వర్షభావ పరిస్థితులలో సాగు చేసిన పంటలను కాపాడుకోవడానికి రైతులు ఒక లీటర్ నీటికి 20 గ్రాముల చొప్పున యూరియా కలిపి కానీ (లేదా) పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని కానీ పిచికారి చేసుకొని తాత్కాలికంగా పంటలను కాపాడుకోవచ్చన్నారు అదేవిధంగా పంట ఇంకా వేయని రైతులు తక్కువ కాల పరిమితి మరియు తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను వేసుకోవాలని సూచించారు. వాతావరణ శాఖ మరియు వ్యవసాయ శాఖ ద్వారా ఇస్తున్న సమాచారాన్ని బట్టి తట్టుకొని పెరగగలిగే కొర్ర, ఉలవలు, జొన్న వంటి పంటలు వేసుకోవాలన్నారు అలాగే ప్రకృతి వ్యవసాయం లాంటి విధానాలను పాటించాలన్నారు రైతులు వరి, మిరప, మొక్కజొన్న లాంటి అధిక నీటి అవసరం ఉన్న పంటలు వేసుకోవద్దన్నారు వాతావరణ పరిస్థితుల్లో చెరువులు నిండి సాగునీరుపారుదల వచ్చే అవకాశం తక్కువగా ఉందని రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలన్నారు అదేవిధంగా ఇప్పటికి సాగు చేసుకున్న రైతులు పంటల బీమా నమోదుకు ఈనెల 15వ తేదీ వరకు అవకాశం ఉందని రైతులు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు రాయితీ పై మినుము విత్తనాలను పంపిణీ చేశామన్నారు ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు కే హేమలత, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాసులు, నాగశ్రీ గ్రామ వ్యవసాయ సహాయకులు జావీద్ బాషా మరియు గ్రామ






# ఎదురుపాడు తలారి మృతి

**కొత్తపల్లి – నంది పత్రిక :** మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామ తలారిగా విధులు నిర్వహిస్తున్న పుల్లయ్య సోమవారం ఆనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ ఉమారాణి తలారి పుల్లయ్య గారి కుటుంబాన్ని పరామర్శించి, పూల మాల వేసి ఆత్మకు శాంతిచేకూరాలని నివాళులు అర్పించారు. అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చే మట్టి ఖర్చుల నిమిత్తం రూ.20వేలు ముగ్గురి కుమారులకు ఇచ్చారు. ఇంకా పుల్లయ్య కుటుంబానికి ప్రభుత్వం నుంచి వర్తించే ఎటువంటి సహాయం అయిన అందిస్తామని అన్నారు కార్యక్రమంలో వీఆర్వో అశోక్ కుమార్ తదితరులు ఉన్నారు.



# కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను అన్ని విధాల ఆదుకోవాలి

**- తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలి**

**- సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఏ ఐ కె ఎస్**



**కర్నూల్ సిటీ నందిపత్రిక** – కర్నూల్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి తక్షణమే అన్ని మండలాల్లో కరువు సహాయక చర్యలు చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె రామాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ, ఏఐకేఎస్ ఆధ్వర్యంలో రైతు సంఘం కల్లూరు మండలం కార్యదర్శి బి రాముడు అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని ఖరీఫ్ సీజన్లో రైతులు సాగుచేసిన పంటలు వర్షాలు కురవక మొలక దశలోనే ఎండిపోయి రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితులు దాపురించాయన్నారు. నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం ప్రకటించాలని అలాగే పక్క రాష్ట్రాల మాదిరి మన రాష్ట్రంలో కూడా రైతులు తీసుకున్న బ్యాంకులలో క్రాప్ లోన్లను రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రధాని రైతులను విస్మరించారని కేవలం పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ వారి స్వలాభం కోసమే పని చేస్తూ రైతాంగానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధానికి ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి కేంద్ర మంత్రులు స్థానిక ఎమ్మెల్యేలు ఊడిగం చేస్తున్నారే తప్ప దేశ రైతాంగం పరిస్థితిని గాలికొదిలేసారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా రాష్ట్రంలో నెలకొన పరిస్థితులను గుర్తించి కరువు జిల్లాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి రైతుల పరిస్థితిని పరిశీలించడం జరిగిందని పంటలు ఏపుగా పెరిగి వాడు ముఖం పట్టి వర్షం లేక రైతులు వేసిన పంటలు కళ్ళముందే వాడిపోతున్నాయని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారని ఇలాంటి తరుణంలో గోరుచుట్టుపై రోకలి పోటు అన్న చందాగా నష్టాల ఊబిలో ఉన్న రైతంగానికి జిల్లా కలెక్టర్ పంటలు బీమాలు తక్షణమే చెల్లించాలని ఆదేశాలు జారీ చేసి డబ్బులు కట్టించుకోవడం బాధాకరమన్నారు. నష్టపోయిన రైతాంగానికి 15 రకాల నిత్యవసర సరుకులను ఉచితంగా అందజేయాలని పశువులకు గ్రాసం, దాన సరఫరా చేయాలని కోరారు. సిపిఐ నర సహకార దర్శి పి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధాని రాష్ట్ర ముఖ్యమంత్రిలకు కార్పొరేట్ శక్తులపై ఉన్న ఆసక్తి రైతాంగం పై లేకపోవడం బాధాకరంగా ఉందని విమానాశ్రయాలు ఆర్భాట ప్రచారాలు చేసుకుంటూ ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని మండిపడ్డారు. కల్లూరు, ఓర్వకల్లు మండలాలలో సిపిఐ పార్టీ బృందాలు వెళ్లి రైతుల పరిస్థితులను పరిశీలించగా పెద్ద ఎత్తున నష్టపోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వమే ఉచిత పంట బీమా కల్పించాలని మూగజీవాలకు గడ్డిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అధికారులకు నెల నెల జీతాలు వస్తాయి వాటితో బతికేయవచ్చని ధీమాతో పాలకులు అధికారులు ఉన్నారని పప్పు దినుసులు కూరగాయలు పంటలను పండించేది రైతులేనన్న విషయాన్ని మరువకూడదని రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందని రైతాంగాని విస్మరించిన ప్రభుత్వాలు డిపాజిట్ కూడా గతిలేక నేడు ఏమయ్యాయో గుర్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికైనా జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి తక్షణమే జిల్లాలో కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులకు రూ.20వేల కరువు పించన్ ప్రకటించాలని వర్షాలు పడితే తిరిగి విత్తనం వేసుకోవడానికి ఉచిత విత్తనాలు ఎరువులు అందించాలన్నారు గ్రామాల్లో నెలకొన్న త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఈనెల 18వ తేదీ జిల్లా కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున రైతుల చేత ఆందోళనలు చేపడతామని అలాగే అమరావతిలో కూడా ఆందోళన చేపట్టి ప్రభుత్వ మెడలు వచ్చేవరకు అలుపెరుగని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాసులు, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు యు. భద్ర కుమార్ అన్వర్, ఏపీ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి పి శ్రావణి రెడ్డి,పావని తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలలోనే ఉంది పిల్లల ఆరోగ్య భవిష్యత్తు.. మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ & కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ సింధియా శుభప్రద




**కర్నూల్ సిటీ నంది పత్రిక** పిల్లల ఆరోగ్య భవిష్యత్తు వారి తల్లుల తల్లిపాలులోనే ఉందని అందుకే ప్రతి మహిళ తమ పిల్లలకు విధిగా పుట్టినరోజు నుండి కనీసం ఆరు నెలల వరకు తల్లిపాల అందించాలని మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ సింధియా శుభప్రద అన్నారు. సోమవారం పర్ల గ్రామంలోని రూరల్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కార్యక్రమంలో అధికారి డాక్టర్ పుష్పలత అధ్యక్షతన అంగన్వాడి సెంటర్ నందు తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. తల్లిపాలులో అత్యధిక పోషక విలువలు రోగనిరోధక శక్తి, పిల్లల ఆరోగ్య ప్రతిష్టతకు కావలసిన అన్ని కొషకాలు ఉంటాయని ఆమె తెలిపారు. కమ్యూనిటీ మెడిసిన్ ఇంటర్ వైద్య విద్యార్థులు పోస్టర్లతో తల్లులకు తల్లిపాల విశిష్టత గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రేణుక, నోడల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ రవి నాయ క్ డాక్టర్ వైష్ణవి డాక్టర్ ప్రసన్న రాణి, పీజీ లు డా. శ్రీలక్ష్మి,డా. పూజ, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ తస్లీమ్ డాక్టర్ నిరంజన్, లెక్చరర్ సురేష్, హెల్త్ ఎడ్యుకేటర్ షణ్ముఖుడు, హెల్త్ సూపర్వైజర్లు సాయిరాం, మాధవ రాజు పార్వతమ్మ, ఏఎన్ఎంలు సుభాషిని, భవాని, అంగన్వాడీ టీచర్ అనసూయ ఆయా ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన సౌకర్యాలతో నూతన మున్సిపల్ కార్యాలయం

**నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించిన కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగర ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన, వేగవంతమైన పౌర సేవలను అందించడమే లక్ష్యంగా నగరపాలక సంస్థ నూతన కార్యాలయ భవనాన్ని అధునాతన సౌకర్యాలతో నిర్మిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. సోమవారం ఎన్ఆర్‌పేటలో నిర్మాణంలో ఉన్న నూతన మున్సిపల్ కార్యాలయ భవనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పౌరులకు సేవలు మరింత సులభంగా, వేగవంతంగా అందేలా అవసరమైన పలు సూచనలు చేశారు. నిర్మాణ పనులను నాణ్యతతో కూడిన ప్రమాణాలను పాటిస్తూ, త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఒకేచోట అన్ని పౌర సేవలు అందుబాటులో ఉండేలా జి+2 నమూనాలో కార్యాలయ భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. భవనంలో అధునాతన సౌకర్యాలు, విశాలమైన కార్యాలయ గదులు, తగిన పార్కింగ్ వసతి, ఫీడింగ్ రూమ్, దివ్యాంగుల సౌకర్యార్థం ర్యాంపులు, భద్రతా ప్రమాణాలకు అనుగుణమైన ఏర్పాట్లు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ నూతన కార్యాలయం అందుబాటులోకి రావడం ద్వారా ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించడంతో పాటు పరిపాలనా వ్యవస్థ మరింత సమర్థవంతంగా, ప్రజలకు చేరువగా మారుతుందని కమిషనర్ తెలిపారు. అంతకన్నా ముందు కమిషనర్ వడ్డేగిరి, బాపూజీనగర్, ఎన్ఆర్‌పేట ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కొండారెడ్డి బురుజు సమీపంలోని అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేసి అక్కడి నిర్వహణను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, డిఈఈ శ్రీనివాసన్, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ జగదీష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటం మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలి కాటసాని రామభూపాల్ రెడ్డి




**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలోని కల్లూరు అర్బన్ 34వ వార్డులో ఉన్న పార్థా గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో మెగా డీఎస్సీలో జరిగిన అవకతవకలు, అక్రమాలపై విద్యార్థి, యువజన విభాగం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రతి వర్గాన్ని మోసం చేసినట్లుగానే, ఇప్పుడు మెగా డీఎస్సీ పేరుతో లక్షలాది మంది నిరుద్యోగ యువత, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని తీవ్ర స్థాయిలోమండిపడ్డారు. మెగా డీఎస్సీ నిర్వహణలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.మెగా డీఎస్సీ అభ్యర్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు వైఎస్సార్సీపీ విద్యార్థి, యువజన విభాగాలు వెనక్కి తగ్గవని, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళనలు, ర్యాలీలతో ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు.అలాగే, మెగా డీఎస్సీలో జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ రిలే నిరహార దీక్షలు మరియు ఈ నెల 10వ తేదీన విద్యార్థి సంఘాలు, నిరుద్యోగ యువతతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు.అదేవిధంగా, సోలార్ ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయిన రైతుల నుంచి టీడీపీ నాయకులు 50 శాతం వరకు కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వైఎస్ఆర్సిపి మాజీ కార్పొరేటర్లు, విద్యార్థి సంఘాల నాయకులు, పాణ్యం నియోజకవర్గ యువత, మెగా డీఎస్సీ అభ్యర్థులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మెగా డీఎస్సీ బాధితులకు సంఘీభావం తెలిపారు.

## దళితులపై దాడులు చేయడం వై.సి.పి. వారికి కొత్తేమి కాదు ! దళితులకు అండగా నిలచేది తెలుగుదేశం ఒక్కటే సోమిశెట్టి వెంకటేశ్వర్లు



**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా, ఆలూరు నియోజకవర్గం శాసనసభ్యులు వీరుపాక్షి ధళితులపై దాడిచేయాన్ని కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. ఈ విషయమై వారు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి పత్రికల వారితో మాట్లాడుతూ దళితులపై దాడులు చేయడమనేది వై.యస్.ఆర్.సి.పి. వారికి కొత్తేమి కాదనీ గతంలో వై.సి.పి. అధికారంలో ఉండాగా ఎంతో మంది యస్.సి.లు, బి.సి.లపైన దాడులు చేయడం, అరెస్టులు చేయించడం పరిపాటిగా మార్చుకొని ఈ వర్గాల వారిని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారు తప్ప వారికి ఏనాడు మేలు చేసిన దాఖలాలు లేవనీ తెలిపారు. వీరుపాక్షి ఒక ప్రజాప్రతినిధి అయివుండి ప్రత్యక్షంగా దాడులకు పూనుకోవడం ఎంతవరకు సమంజసము. అధికార పార్టీ ఇన్చార్జీగా అక్కడ వైకుంఠం జ్యోతి ఉన్నారు. అయినా మీరు ప్రతిపక్ష యం.యల్.ఎగా ఉంటూ తెలుగుదేశంపార్టీకి చెందిన దళిత మహిళపైన దాడికి పాల్పటి వారి వస్త్రాలను చించి, వివస్త్రను చేసినంత పనిచేశారు. మీరు చట్టాన్ని అతిక్రమించినందున చట్టం తనపాని తాను చేసిందనీ, పోలీసులు అరెస్టు చేయడం రిమాండుకు పంపడం జరిగింది. అయితే వై.సి.పి.కి చెందిన పెద్ద పెద్ద నాయకులు నోటికొచ్చినట్లు చంద్రబాబు పైన విమర్శలు చేయడం చూస్తే, దళితులపై దాడిచేసిన వారినీ వై.సి.పి. వారు సమర్థించడాన్ని బట్టి ధలితులపట్ల వై.సి.పి. వారికున్న కపట ప్రేమ అర్థమౌతుందనీ అన్నారు. దళితులపట్ల దాడికి పాల్పడిన యం.యల్.ఎ.కు బాసటగా నిలిచి వారిని సమర్థిస్తూ వై.సి.పి. మాజీ యం.యల్.ఎలు, మాజీ యం.యల్.సి.లు మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. గతంలో వై.సి.పి. అధికారంలో ఉండగా కేవలం మాస్కు అడిగిన పాపానికి డా,, సుధాకర్ ని ఎలా చిత్రహింసలకు గురిచేసి పిచ్చివాన్ని చేసి అతని మరణానికి కారణమైనది రాష్ట్ర ప్రజలందరికి తెలుసనీ గుర్తుంచేశారు. ఇవేకాక మరేన్నో సంగటనులు సై.సి.పి. హయాంలో జరిగాయన్నారు. రాష్ట్రంలో దళితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ఎంతో ప్రాముఖ్యతనిస్తూ వారి ఉన్నతికి పాటుపడుతున్నారనీ, కనుక దళిత సోదరులకు ఒకటే విజ్ఞప్తి మీ కోసం అనుక్షణం పరితపించే చంద్రబాబునాయుడు మీకు అండగా ఉంటారనీ, ఇప్పటికైనా వై.యస్.ఆర్.సి.పి. వారు దళితులపై జరుపుతున్న దాడులను ప్రతిఘటించాలనీ, మిమ్ములను ఓటుబ్యాంక్గా వాడుకొని గెలిచిన తర్వాత మీ పైనే దాడులకు పాల్పడుతున్న ఇలాంటి వారికి రోజులలో తగిన బుద్ది చెప్పాలనీ హితవు కోరుతున్నాను.

## తల సేమియా బాధితురాలికి అండగా ఉంటా జనసేన నాయకులు సంధ్యా విక్రమ్ కుమార్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఇటీవల సోషల్ మీడియా లో వస్తున్న వార్త నేపథ్యంలో తలసేమియా వ్యాధితో భాధ పడుతున్న భూమిక ను వారి స్వగ్రామం అయినా కోడుమూరు నియోజకవర్గం కర్నూలు మండలం పూడూరు గ్రామంలో పరామర్శించి చిన్నారి యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్న కోడుమూరు నియోజకవర్గ జనసేన నాయకులు సంధ్యా విక్రమ్ కుమార్ ఈ సందర్భంగా సంధ్యా విక్రమ్ కుమార్ మాట్లాడుతూ చిన్నారి చికిత్స కు మా వంతుగా సహకరిస్తామని అదే విధంగా వ్యాధి తీవ్రత ను పార్టీ పెద్దల దృష్టికి తీసుకొని పోతామని ప్రభుత్వం పెద్దల దృష్టికి తీసుకొనిపోతామని భోరోసా ఇచ్చారు ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు గంధం చిన్న ధనుంజయ్ ప్రసాద్ తిమ్మప్ప రాజు శివ అమీన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా కారాగారం (సబ్ జైలు)లో ఉన్న ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి ని పరామర్శించిన వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** అక్రమంగా అరెస్టు చేసిన ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి ని కర్నూలు జిల్లా కారాగారం (సబ్ జైలు)లో ములాఖాత్ ద్వారా కలిసి పరామర్శించిన వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరూపాక్షి కి ధైర్యం చెబుతూ, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు.. ప్రజల తరఫున పోరాడే నాయకులను ఎంతగా అణచివేయాలని ప్రయత్నించినా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలపై తన పోరాటాన్ని మరింత ఉధృతంగా కొనసాగిస్తుందని కాటసాని రామభూపాల్ రెడ్డి స్పష్టం చేశారు.చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా రాజ్యాంగం, చట్టాల ప్రకారమే విధులు నిర్వహించాలని కాటసాని రామభూపాల్ రెడ్డి అన్నారు. అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు రావడం పోలీసు వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీస్తుందని పేర్కొన్నారు.ప్రతి పోలీసు అధికారి తన మనసాక్షిని చంపుకొని కాకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడే విధంగా వ్యవహరించాలని సూచించారు. అధికారాలు శాశ్వతం కావని, కానీ చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా పనిచేసిన సేవ మాత్రం ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా పార్టీ జనరల్ సెక్రెటరీ అక్కిమీ హనుమంత రెడ్డి ,మాజీ కార్పొరేటర్లు గాజుల శ్వేతా రెడ్డి , నారాయణ రెడ్డి , కర్నూలు యువజన విభాగ అధ్యక్షుడు ఎద్దుల శివారెడ్డి , పాలకొలను రమేష్ , సాయి కృష్ణ , ఎరుకల రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేతన్న సేవ పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఎంతో అభినందనీయం

**ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**




**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 3 నంది పత్రిక** మన రాష్ట్రంలోని చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని మన కూటమి మంత్రివర్గం 'నేతన్న సేవ' పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే భూమా అఖిల తెలిపారు . ఆగస్టు 7న 'జాతీయ చేనేత దినోత్సవం' పర్వదినాన ప్రారంభం కానున్న ఈ పథకం ద్వారా ప్రతి నేతన్న కుటుంబానికి ఏటా రూ. 25,000 వేలు ఆర్థిక సాయం అందించడమే కాకుండా, 50 ఏళ్లు దాటిన వారికి రూ. 4,000 వేలు పింఛన్ మరియు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పిస్తున్నాం. ఈ పథకాలు మరియు సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఏడాదికి ప్రతి చేనేత కుటుంబానికి రూ. 81,000 వేలకు పైగా లబ్ధి చేకూరనుంది. చేనేత రంగాన్ని బలోపేతం చేస్తూ, మగ్గం నేసే ప్రతి చేతికి ఆర్థిక భరోసానిస్తూ ఆళ్లగడ్డలోని చేనేత కుటుంబాలతో సహా రాష్ట్రంలోని నేతన్నలందరికీ అన్ని విధాలా అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే అఖిల ప్రియ తెలిపారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com